
యతిరాజనాథవల్లి గోష్ఠి
6-1
పైకల్
6-1
పైకల్

*1. వైగల్ పూం కజి*వాయ్ । వందు మేయుం కురుకి నంగాళ్ ।
శెయ్ కొళ్ శెన్నెల్ ఉయర్ । తిరువణ్ వండూర్ ఉరైయుం ॥
కైకొళ్ శక్కరత్తు । ఎన్ కనివాయ్ ప్పెరుమానై కండు ।
కైకళ్ కూప్పి చొల్లీర్ । వినై యాట్టియేన్ కాదన్మైయే ॥ (2) 3451
2. కాదల్ మెన్ పెడైయోడు । ఉడన్ మేయుం కరునారాయ్ ।
వేద వేళ్వి యొళి ముజం*గుం । తణ్ తిరువణ్ వండూర్ ॥
నాదన్ ఇాల మెల్లాం ఉండ । నం పెరుమానై కండు ।
పాదం కైతొజు*దు పణియీర్ । అడియేన్ తిరమే ॥
3. తిరంగళాగి ఎంగుం । శెయ్ గళూడు ఉజ*ల్ పుళ్ళినంగాళ్ ।
శిరంద శెల్వం మల్గు । తిరువణ్ వండూర్ ఉరైయుం ॥
కరంగు శక్కర కై్క । కనివాయ్ పెరుమానై కండు ।
ఇరంగి నీర్ తొజు*దు పణియీర్ । అడియేన్ ఇడరే ॥
4. ఇడరిల్ పోక మూజ్* గి । ఇణైందు ఆడుం మడ అన్నం గాళ్ ।
విడరిల్ వేద ఒలి ముజం*గుం । తణ్ తిరువణ్ వండూర్ ॥
కడలిన్ మేని ప్పిరాన్ । కణ్ణనై నెడుమాలై కండు।
ఉడలం నైందు ఒరుత్తి । ఉరుకు మెన్రు ఉణర్తు మినే ॥
5. ఉణర్తల్ ఊడల్ ఉణరుందు । ఉడన్ మేయుం మడ అన్నంగాళ్ ।
తిణర్త వణ్డల్ గళ్ మేల్ । శంగు శేరుం తిరువణ్ వండూర్ ॥
పుణర్త పూం తణ్ తుజా*య్ ముడి । నం పెరుమానై కండు ।
పుణర్త కై ఇనరాయ్ । అడియేనుక్కుం పోర్తుమినే ॥
6. పోర్తియాన్ ఇరందేన్ । పున్నై మేల్ ఉరై పూం కుయిల్ గాళ్ ।
శేర్తిల్ వాళై తుళ్ళుం । తిరువణ్ వండూరు రైయుం ॥
ఆర్తిల్ ఆజి* అంకై । అమరర్ పెరుమానై కండు ।
మార్తం కొండు అరుళీర్ । మైయల్ తీర్వదు ఒరు వణ్ణమే ॥
7. ఒరువణ్ణం శెన్రు పుక్కు । ఎనక్కు ఒన్రురై ఒణ్ కిళియే ।
శెరు ఒణ్ పూం పొజి*ల్ శూజ్* । శెక్కర్ వేలై తిరువణ్ వండూర్ ॥
కరు వణ్ణం శెయ్య వాయ్ । శెయ్య కణ్ శెయ్య కై శెయ్య కాల్ ।
శెరు ఒణ్ శక్కరం శంగు । అడై యాళం తిరుంద క్కండే ॥

8. తిరుంద క్కండెన క్కొన్రు ఉరై యాయ్ । ఒణ్ శిరు పూవాయ్ ।
శెరుంది ఇాజ*ల్ మగిజ్* । పున్నై శూజ్* తణ్ తిరువణ్ వండూర్ ॥
పెరుందణ్ తామరై కణ్ । పెరునీళ్ ముడినాళ్ తడంతోళ్ ।
కరుందిణ్ మాముగిల్ పోల్ । తిరుమేని అడిగళైయే ॥
9. అడిగళ్ కైతొజు*దు । అలర్ మేల్ అశైయుం అన్నంగాళ్ ।
విడివై శంగు ఒలిక్కుం । తిరువణ్ వండూరు రైయుం ॥
కడియ మాయన్ తన్నై । కణ్ణనై నెడుమాలై కండు।
కొడియ వల్వినై యేన్ । తిరం కూరుమిన్ వేరుకొండే ॥
10. వేరు కొండు ఉమ్మైయాన్ ఇరందేన్ । వెరివండి నంగాళ్ ।
తేరునీర్ పంబై । వడపాలై తిరువణ్ వండూర్ ॥
మారిల్ పోర్ అరక్కన్ । అదిళ్ నీరెజ* శెర్తు ఉగంద ।
ఏరు శేవకనార్కు । ఎన్నైయుం ఉళళ్ ఎన్మింగళే ॥
*11. మిన్ కొళ్ శేర్ పురినూల్ కురళాయ్ । అగల్ ఇాలం కొండ ।
వన్ కళ్వన్ అడిమేల్ । కురుగూర్ చడగోపన్ శొన్న ॥
పణ్ కొళ్ ఆయిరత్తుళ్ ఇవైపత్తుం । తిరువణ్ వండూర్కు।
ఇణ్ కొళ్ పాడల్ వల్లార్ । మదనర్ మిన్ ఇడైయవర్కే ॥ (2) 3461

THIRUVAMOZHI
6-1 VAIKAL





ఆళ్వార్లు పరమాత్మ యొక్క విరహ వేదన భరించలేక ఏం చేసారు?


తి.మొ.(6-1)వైకల్ అవతారిక: ఆళ్వార్లు వరుసగా 4తి.మొ.లలో శరణాగతి చేసినా స్వామితో ప్రత్యక్ష సంశ్లేషం కావాలనే తమ ఆశ నెరవేరనందున విరహవేదనతో పిరాట్టి అవస్థను పొంది, సముద్రతీరంలో సంచరిస్తున్న కొన్ని పక్షులను చూసి వాటితో తిరువణ్ వణ్ణూర్ లోని పెరుమాళ్ళకు తమ బాధను తెలుపమని ఈ తి.మొ.లో దూతప్రేషణ చేస్తున్నారు పరాఙ్కుశ నాయిక.



6-1 AVATHARIKA



శ్రీ పంబనియప్పన్ - తిరువణ్ వణ్ణూర్




తి.మొ.(6-1-1)పాశురంలో "ప్రతిరోజూ అందమైన పిల్లకాలువయందు వచ్చి మేస్తున్న సారసపక్షులారా! పొలం నిండా ఎర్ర ధాన్యపు చేలు పుష్కలంగా పెరిగి ఉన్న తిరువణ్ వణ్ణూర్లో నిత్యవాసము చేస్తున్న చక్రధారి, దొండపండు వంటి అధరములు కల నా స్వామిని చూసి చేతులు జోడించి ఈ పాపాత్మురాలి అభినివేశమును చెప్పండి" అంటూ సారసపక్షులతో దూతప్రేషణ చేస్తున్నారు ఆళ్వార్ నాయిక.

29-9-2022

2) నాయకుని వద్దకు నాయిక దూతలను ఎందుకు పంపాలి? (3 కారణాలు వ్రాయండి)

2.(1)పరమాత్మ ఆర్తి తెలుసుకొనగలవాడు(2)దయగలవారు,రావడానికి తగిన శక్తి గలవాడు.

6-1-1



6-1

RAMA, SITA GNANAM



VALI, SURIVULU



DHAYA



RAMA,RAVANA
SHAKTHI



ADIYEN NAMBURU SIRISHA
RAMANUJA DASI GUNTUR

AVATHARIKA, PASURAM 1

తాత్పర్యం అందించిన శ్రీమతి పద్మజగారికి దాసోహమ్

చిత్రాలను అందించిన వారు: అడియేన్ నంబూరు శిరీష రామానుజ దాసి గుంటూరు







# THIRUVAMOZHI 6-1 VAIKAL

30-9-2022

ఆళ్వార్ నాయిక ఎవరికి తాము దాసురాలిని(అడియేన్) అంటున్నారు? నిన్న అంజలి చేయమన్నారు, ఈరోజు పాదముల పై బడి (సాష్టాంగం) నమస్కరించమంటున్నారు! ఎవరిని, ఎవరి వద్ద??!!

తి.మొ.(6-1-2)పాశురంలో "ప్రేమ మరియు మృదు స్వభావం కల ఆడపక్షితో కలసి మేస్తున్న ఓ నల్లని నారపక్షీ! వేదధ్వని, యాగ కోలాహలం ఘోషిస్తున్న చల్లని తిరువణ్ వణ్డూర్ కి నాథుడు, (ప్రళయసమయంలో) సకల జగత్తును (రక్షణార్థమై)మ్రింగిన మన స్వామిని దర్శించి, వాని శ్రీపాదములకు నమస్కరించి, నా విషయం విన్నవించండి" అంటూ ఒక నారపక్షిని ప్రార్థిస్తున్నారు ఆళ్వార్ నాయిక.




శ్రీ పంబనియప్పన్ - తిరువణ్ వణ్డూర్

6-1-2







తి.మొ.(6-1-3)పాశురంలో "గుంపులుగా చేరి అంతటా పొలముల మధ్యలో సంచరిస్తున్న పక్షులారా! గొప్ప సంపద వర్ధిల్లే తిరువణ్ వణ్డూర్ లో నిత్యవాసం చేస్తున్న, పరిభ్రమించే (సుదర్శన)చక్రాన్ని శ్రీహస్తమునందు ధరించి, ఎర్రని దొండపండు వంటి అధరములు కల (పామ్బణైయప్పన్)స్వామిని చూసి మీరు వంగి నమస్కరించి, నా దుఃఖమును తెలుపండి" అంటూ పక్షుల గుంపులను అర్థిస్తున్నారు పరాఙ్కుశ నాయిక.



7.కైకళ్ కూప్పి= చేతులు జోడించి అంజలి చేయడం
పాదమ్ కై తొழுదు = పాదములకు చేతులు జోడించి నమస్కరించడం, పాదములపై పడి నమస్కరించడం
ఇఱఞ్జి తొழுదు= వంగి తలవంచి నమస్కరించడం




THIRUVAMOZHI VAIKAL

6-1-3

ఆచార్యుల వారిని లేదా భాగవతులను చూడగనే మనము చేతులు జోడించి తలవంచి ఆత్మాభిమానాన్ని, పక్కన పెట్టి దండవత్ ప్రణామం (సాష్టాంగ నమస్కారం) చేయటం అనేది మనం ఆచరణ పర్యంతం అవలంబించవలసినది.


CHAKRADHARI


శ్రీ పంబనియప్పన్ - తిరువణ్ వణ్డూర్

6-1-3






















ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR

తాత్పర్యం అందించిన శ్రీమతి పద్మజగారికి దాసోహమ్


PASURAM 2,3





# THIRUVAMOZHI
# 6-1 VAIKAL

## PASURAM 4,5



శ్రీ పంబనియప్పన్ - తిరువణ్ వణ్ణూర్






ప్రణయిత్వంలోని మూడు దశలు ఏమిటి? నాయిక ఏమంటున్నారు?!
ఆళ్వార్ నాయిక ఈరోజు(4,5 పాశురాలలో) ఎవరితో దూతప్రేషణ చేస్తున్నారు?!!

తి.మొ.(6-1-4)పాశురంలో "విశ్లేష దుఃఖము లేని సంభోగసుఖంలో మునిగి, కలసి సంచరిస్తున్న విధేయములైన హంసలారా! విచ్ఛేదం లేకుండా వేదధ్వని ఘోషిస్తున్న చల్లని తిరువణ్ వణ్ణూర్ లోని సముద్రవర్ణుడు, ఉపకారకుడు అయిన కృష్ణుని, ఆశ్రిత వ్యామోహశీలుని చూసి.. శరీరం శిథిలమై ఒకతె కరిగిపోతోంది అని తెలియచేయండి" అని పరాఙ్ముఖనాయిక హంసలను ప్రార్థిస్తున్నది.

**6-1-4**







**1-10-2022**

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR

తి.మొ.(6-1-5)పాశురంలో "సంశ్లేష-విశ్లేషాలను తెలుసుకుని కూడి(కలసి) ఉండి మేస్తున్న విధేయులైన హంసలారా! దట్టమైన ఎండిన బురద మీద శంఖములు చేరి ఉన్న తిరువణ్ వణ్ణూర్ లోని.. కూర్చిన అందమైన చల్లని తులసిమాలికను కిరీటమునందు కల మన స్వామిని చూసి, చేతులు జోడించి దాసురాలి గురించి మంచి మాటలు చెప్తూ స్తోత్రము చేయండి" అని హంసలతో అంటున్నారు ఆళ్వార్ నాయిక.



శ్రీ పంబనియప్పన్ - తిరువణ్ వణ్ణూర్

**6-1-5**











**తాత్పర్యాలను అందించిన శ్రీమతి పద్మజా గారికి దాసోహం**

**చిత్రాలను అందించిన వారు: అడియేన్ నంబూరు శిరీష రామానుజ దాసి గుంటూరు**











**THIRUVAMOZHI 6-1 VAIKAL**

## PASURAM 6,7,8



దూతలుగా వెళ్తున్న పక్షులకు తిరిగి వచ్చాక ఏం చెప్పమంటున్నారు?
తాను సీతమ్మ అంత గొప్పది అయినా దూతలు కేవలం పక్షులే అయినా ఎంతో గౌరవిస్తున్న ఆళ్వార్ నాయిక!

తి.మొ.(6-1-6)పాశురంలో "పొన్నచెట్ల మీద ఉండే అందమైన కోకిలలారా! బురద ప్రదేశంలో చేపలు తుళ్ళిపడుచున్న తిరువణ్ వణ్డూర్ లో నిత్యవాసం చేస్తున్న.. దయగల చక్రాన్ని శ్రీ హస్తమునందు ధరించిన నిత్యసూరి నిర్వాహకుని దర్శించి నా భ్రమ తీరే ఒక విధమైన సమాధానాన్ని (స్వామి యొక్క బదులును) తీసుకొచ్చి అనుగ్రహించండని (మిమ్మల్ని) స్తుతించి నేను యాచిస్తున్నాను" అంటున్నారు ఆళ్వార్ నాయిక.

తి.మొ.(6-1-7)పాశురంలో "అందమైన ఓ చిలుకా! వాదులాడుకొనేలా చేసే అందమైన పూల తోటలతో చుట్టబడిన ఎర్రని సముద్రపు ఒడ్డు కలిగిన తిరువణ్ వణ్డూర్ లో (ఏదో) ఒక విధంగా చేరి ప్రవేశించి... నీలవర్ణుని యొక్క ఎర్రని తిరు అధరములు తిరునేత్రములు శ్రీహస్తములు శ్రీపాదములు, యుద్ధోన్ముఖమైన సుందర సుదర్శనము, శ్రీపాఞ్చజన్యములనే చిహ్నములను స్పష్టంగా చూచి, నా గురించి ఒక మాట విన్నవించుము" అని ప్రార్థిస్తున్నారు పరాఙ్కుశనాయిక.

తి.మొ.(6-1-8)పాశురంలో "అందమైన ఓ చిన్ని చిలుకా! శెరున్ది, ఇరువిడి, పొగడ, పొన్న వృక్షములచే చుట్టబడిన తిరువణ్ వణ్డూర్ లో విశాలమైన చల్లనైన తామరలను పోలిన తిరునేత్రములు, మిక్కిలి పొడవైన కిరీటము, విశాలమైన నాలుగు భుజములు, నల్లనైన ధృఢమైన గొప్పదైన మేఘమును పోలిన దివ్యతిరుమేని కల స్వామిని చక్కగా చూసి నా విషయమై ఒకమాట చెప్పుము" అంటున్నారు ఆళ్వార్ నాయిక.







**2-10-2022**




**తాత్పర్యాలను అందించిన శ్రీమతి పద్మజా గారికి దాసోహం**

**చిత్రాలను అందించిన వారు అడియేన్ నంబూరు శిరీష రామానుజ దాసి గుంటూరు**



## THIRUVAMOZHI 6-1 VAIKAL







దూతలన్నింటిలోకి తుమ్మెదలనే ఎందుకు ప్రత్యేకం అంటున్నారు?
ఇది వింటే మాకేంటి? అంటారా!!! ఆలస్యమెందుకు అది కూడా వినండి...

తి.మొ.(6-1-9)పాశురంలో "పూల మీద సంచరించే ఓ హంసలారా! ప్రాతఃకాల సూచక శంఖారావం ధ్వనించే తిరువణ్ వణ్ణూర్ లో నిత్యవాసం చేస్తున్న (నన్నెడబాసిన)క్రూరుడు, వంచకుడు, కృష్ణుడుగా అవతరించిన గొప్ప మహిమ కల సర్వేశ్వరుని చూసి, శ్రీపాదములకు అంజలి చేసి, మిక్కిలి క్రూరపాపములు కల నా దుఃఖమును ఏకాంతమందు విన్నవించండి" అంటూ ప్రార్థిస్తున్నారు పరాఙ్కుశనాయిక.

తి.మొ.(6-1-10)పాశురంలో "పరిమళిస్తున్న గుంపుగా ఉన్న తుమ్మెదలారా! మిమ్మల్ని నేను విలక్షణమైనవారిగా ఎంచి యాచిస్తున్నాను, నిర్మలమైన నీరు కల పంపానదికి ఉత్తరాన ఉన్న తిరువణ్ వణ్ణూర్ లోని స్వామి, సాటిలేని యుద్ధనిపుణుడైన రాక్షసుని(రావణుని) ప్రాకారములను భస్మమయ్యేలా నశింపచేసి ఆనందించిన వర్ధిల్లే శౌర్యము కల సర్వేశ్వరునికి నా గురించి (నీ రక్ష్యకోటిలో ఒకతె) ఉన్నది అని చెప్పండి" అంటూ విన్నవిస్తున్నారు ఆళ్వార్ నాయిక.




తాత్పర్యాలను అందించిన శ్రీమతి పద్మజా గారికి దాసోహం

3-10-2022

చిత్రాలను అందించిన వారు అడియేన్ నంబూరు శిరీష రామానుజ దాసి గుంటూరు

PASURAM 9,10,11

తి.మొ.(6-1-11)పాశురంలో "కాంతివంతమైనదై (స్వామి తిరుమేనితో) చేరి ఉన్న యజ్ఞోపవీతము కల పొట్టి బ్రహ్మచారియైన వామనుడై, విశాలమైన భూమిని స్వీకరించిన మహావంచకుడైన సర్వేశ్వరుని శ్రీపాదముల విషయంగా కురుకాపురీధీశులైన శ్రీమత్ శఠకోపమునులు అనుగ్రహించిన గానరూపమైన వెయ్యి పాశురాలలో తిరువణ్ వణ్ణూర్ పరంగా మధురమైన పాటలైన ఈ పది పాశురాలను సేవించేవారు మెరుపు వలె ప్రకాశించే నడుము కల స్త్రీలకు మన్మథుని వలె... శ్రీవైష్ణవులకు (తద్వారా సర్వేశ్వరునికి) భోగ్యభూతులై ఉంటారు" అంటూ ఫలశ్రుతిని అనుగ్రహిస్తున్నారు.

# విజయదశమి
# శుభాకాంక్షలు




యతిరాజనాథవల్లి గోష్ఠి
6-2
మిన్నిడై
6-2
మిన్నిడై






JAYA SRIMANARAYANA


THIRUVAIMOZHI 6-2
MINNIDAI








# 6-2
# MINNIDAI




తాత్పర్యం
అందించిన
శ్రీమతి
పద్మజగారికి
దాసోహమ్



చిత్రాలను అందించిన వారు:
అడియేన్ నంబూరు శిరీష
రామానుజ దాసి గుంటూరు

**తిరువాయి మొజి***  6 వ పత్తు - 2. మిన్ని డై మడవార్ (3462- 3472)

*1. మిన్ని డై మడవార్ గళ్ నిన్నరుళ్ శూడువార్ । మున్ను నాన్ అదు అంజువన్ ।
మన్ను డై ఇలంగై । అరణ్ కాయంద మాయవనే ॥
ఉన్ను డైయ శుండాయం నాన్ అరివన్ । ఇనియదు కొండు శెయివదెన్ ।
ఎన్ను డైయ పందుం కజ*లుం । తందు పోకు నంబీ ॥ (2) 3462
2. పోకు నంబి । ఉన్ తామరై పురై కణ్ణి మైయుం శెవ్వాయ్ మురువలుం ।
ఆ కులంగళ్ శెయ్య । అజి* దర్కే నోర్ట్రోమే యాం ॥
తోకై మా మయిలార్ గళ్ నిన్ అరుళ్ శూడువార్ । శెవి ఓశై వైత్తెజ* ।
ఆకళ్ పోగవిట్టు । కుజ*ల్ ఊదు పోయిరుందే ॥
3. పోయిరుందు నిన్ పుళ్ళువం అరియాద వర్కు । ఉరైనంబి । నిన్ శెయ్య
వాయిరుం కనియుం కంగళుం । విపరీత మిన్నాళ్ ॥

వేయిరుం తడం తోళినార్ । ఇత్తిరు అరుళ్ పెరువార్ యవర్ కొల్ ।
మాయిరుం కడలై కడైంద । పెరుమానాలే ॥
4. ఆలినీళ్ ఇలై ఏజు*లగం ఉండు । అన్రు నీ కిడందాయ్ । ఉన్ మాయంగళ్
మేలై వానవరుం అరియార్ । ఇని ఎంపరమే ॥
వేలినేర్ తడం కణ్ణినార్ । విళైయాడు శూజ*లై చూజ్*వే నిన్రు ।
కాలి మేయిక్క వల్లాయ్ । ఎమ్మై నీకజ* రేలే ॥
5. కజ*రేల్ నంబి । ఉన్ కైతవం మణ్ణుం విణ్ణుం నన్ గరియుం। తిణ్ శక్కర
నిజ*రు తొల్ పడైయాయ్ । ఉనక్కు ఒన్రు ఉణర్తువన్ నాన్ ॥
మజ*రు తేన్ మొజి*యార్గళ్ నిన్నరుళ్ శూడువార్ । మనం వాడి నిర్క । ఎం
కుజ*రు పూవై యొడుం । కిళియోడుం । కుజ*గేలే ॥
6. కుజ*కి ఎంగళ్ కుజ*మణన్ కొండు । కోయిన్మై శెయిదు కన్మం ఒన్రిల్లై ।
పజ*కి యాం ఇరుప్పోం । పరమే ఇత్తిరు వరుళ్ గళ్ ॥
అజ*కియార్ ఇవ్వులగు మూన్రుక్కుం । తేవిమై తగువార్ వలర్ ఉళర్ ।
కజ*కం ఏరేల్ నంబి । ఉనక్కుం ఇళైదే కన్మమే ॥
7. కన్మం అన్రు ఎంగళ్ కైయిల్ పావై పరిప్పదు । కడల్ ఞాలం ఉండిట్ట ।
నిన్మలా నెడియాయ్ । ఉనక్కేలుం పిజై* పిజై*యే ॥
వన్మమే శొల్లి ఎమ్మై నీ విళైయాడుది । అదు కేట్కిల్ ఎన్నైమార్ ।
తన్మ పావం ఎన్నార్ । ఒరు నాన్రు తడి పిణక్కే ॥
8. పిణక్కి యావైయుం యావరుం । పిజ*యామల్ పేదిత్తుం పేది యాదదు । ఓర్
కణక్కిల్ కీర్తి వెళ్ళ । క్కదిర్ ఞాన మూర్తి ఇనాయ్ ॥
ఇణక్కి ఎమ్మై ఎం తోజి*మార్ విళైయాడ పోదుమిన । ఎన్న పోందోమై ।
ఉణక్కి నీవళై త్తాల్ । ఎన్ శొల్లాయ్ ఉగవాద వరే ॥
9. ఉగవైయాల్ నెంజం ఉళ్ళురుగి । ఉన్ తామరై త్తడంకణ్ విజి* గళిన్ ।
అగవలై పడుప్పాన్ । అజి*త్తాయ్ ఉన్ తిరువడి యాల్ ॥
తగవు శెయిదిలై ఎంగళ్ శిర్ట్రిలుం । యాం అడుశిరు శోరుం కండు । నిన్
ముగ ఒళి తిగజ* । మురువల్ శెయిదు నిన్రిలైయే ॥
10. నిన్రిలంగు ముడియినాయ్ । ఇరుపత్తోర్ కాల్ అరశు కళైకట్ట ।
వెన్రి నీళ్ మజు*వా । వియన్ ఞాలం మున్ పడైత్తాయ్ ॥
ఇన్రి ఇవ్వాయర్ కులత్తై । వీడుయ్య తోన్రియ కరుమాణిక్క చ్చుడర్ ।
నిన్రన్నాల్ నలివే పడువోం ఎన్రుం । ఆయిచ్చి యోమే ॥

*11. ఆయిచ్చి యాగియ వన్నైయాల్ । అన్రు వెణ్ణెయ్ వార్త్తైయుళ్ । శీర్ట్ర ముండు అజు*
కూత్త వప్పన్ తన్నై । కురుగూర్ చడగోపన్ ॥
ఏత్తియ తమిజ్* మాలై । ఆయిరత్తుళ్ ఇవైయుం ఓర్ పత్తి శై యొడుం ।
నాత్తన్నాల్ నవిల ఉరైపార్కు । ఇల్లై నల్ కురవే ॥ (2) 3472





Anudinam.org Visit
Swami Nampillai

## THIRUVAMOZHI 6-2 MINNIDAI




SrIvaishNava guruparamparai - ... Visit
vadakku thiruveedhi pillai |


ప్రణయకోపంతో నాయిక ఏం చేసింది? ఇలా చేయడం సబబేనా?!

తి.మొ.(6-2)మిన్నిడై అవతారిక: "పరాఙ్కుశనాయిక పంపిన పక్షులు పరమాత్మకు ఆమె దుఃఖాన్ని విన్నవించిన పిమ్మట ఆ స్వామి కొంత ఆలస్యంగా వచ్చాడు. అందుకని ఆ కాస్త విరహమును కూడా సహించలేని ఆళ్వార్ నాయిక తమ వద్దకు వచ్చిన సర్వేశ్వరునితో ప్రణయకోపంతో "నీవిక్కడకు రావద్దు, మీ కిష్టమైన స్త్రీల వద్దకే వెళ్ళండి" అంటూ తిరస్కరించగా, పరమాత్మ తన అందం, వినయం, సౌలభ్యం చూపించి నాయికను వశపరచుకునే ప్రయత్నం చేసి ఈ తి.మొ. చివరకు నాయిక అలుక తీర్చాడు స్వామి."

## 6-2 AVATHARIKA


6-10-2022





తాత్పర్యం అందించిన శ్రీమతి పద్మజగారికి దాసోహమ్







kazhiyur varadan's blog Visit
Nammazhwar Paraankusa Nayaki Thirukkolam –...

చిత్రాలను అందించిన వారు: అడియేన్ నంబూరు శిరీష రామానుజ దాసి గుంటూరు








THIRUVAMOZHI
6-2 MINNIDAI






6-10-2022

తాత్పర్యం అందించిన శ్రీమతి పద్మజగారికి దాసోహమ్


ప్రణయకోపంతో నాయిక ఏం చేసింది? ఇలా చేయడం సబబేనా?!


తి.మొ.(6-2)మిన్నిడై అవతారిక: "పరాఙ్కుశనాయిక పంపిన పక్షులు పరమాత్మకు ఆమె దుఃఖాన్ని విన్నవించిన పిమ్మట ఆ స్వామి కొంత ఆలస్యంగా వచ్చాడు. అందుకని ఆ కాస్త విరహమును కూడా సహించలేని ఆళ్వార్ నాయిక తమ వద్దకు వచ్చిన సర్వేశ్వరునితో ప్రణయకోపంతో "నీవిక్కడకు రావద్దు, మీ కిష్టమైన స్త్రీల వద్దకే వెళ్ళండి" అంటూ తిరస్కరించగా, పరమాత్మ తన అందం, వినయం, సౌలభ్యం చూపించి నాయికను వశపరచుకునే ప్రయత్నం చేసి ఈ తి.మొ. చివరకు నాయిక అలుక తీర్చాడు స్వామి."







6-2 AVATHARIKA















ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR






**THIRUVAMOZHI**
**6-2 MINNIDAI**

కోపంలో ఉన్న నాయిక రామ పరాక్రమాన్ని ఎందుకు వర్ణిస్తున్నది?!
ఎన్నడూ లేనిది ఆళ్వార్లు ఎందుకు "నాది" అంటూ బంతి,గచ్చకాయలను తనవి అని ఎందుకంటున్నారు?!!



7-10-2022


తి.మొ.(6-2-1)పాశురంలో
సర్వేశ్వరుడు ఆలస్యంగా వచ్చినందుకు ప్రణయ కోపంతో ఉన్న నాయిక తమ బంతి గచ్చకాయలను తీసుకుని అలభ్యలాభంగా మురిసిపోతున్న స్వామితో "మెరుపు వలె ప్రకాశించే నడుము కల విధేయులైనవారు, నీ యొక్క దయ(ప్రేమ)ను పొందినవారి ముందు (నా బంతిని తీసుకోవడం మంచిది కాదు, అలా చేస్తే వారు నిన్ను తిరస్కరిస్తారు), అది (ఆ తిరస్కారం) చూసి, (వారి తిరస్కారం వలన నీవు పడబోయే దుఃఖానికి) నేను భయపడుతున్నాను; సమర్థుడైన రాజు(రావణుని)చే పరిపాలింప బడ్డ లంకానగరపు కోటను నశింపచేసిన వంచకుడా! నీ కపటము ("ఏకపత్నీవ్రతుడను, నీవు తప్ప నాకు వేరే స్త్రీ లేదు" అనే కపట మాటలు) నేను ఎరుగుదును; ఇకమీద దానితో(ఆ కపటంతో) ఏమి చేస్తావు (నీ వంచన తెలిసిపోయిందిగా!)? ఓ పూర్ణుడా నా బంతినీ గచ్చకాయను ఇచ్చి (నీకిష్టమైన వారి వద్దకు) పొమ్ము" అంటున్నారు పరాఙ్కుశ నాయిక.





గచ్చకాయలు











తాత్పర్యాలను అందించిన శ్రీమతి పద్మజా గారికి దాసోహం

చిత్రాలను అందించిన వారు అడియేన్ నంబూరు శిరీష రామానుజ దాసి గుంటూరు



Surpanakha










నాయిక పొమ్మంటే, కొంటెకృష్ణయ్య ఏం చేసాడు??
అవునంటే కాదనిలే... కాదంటే అవుననిలే... ఆడువారి మాటలకు అర్థాలే వేరులే....
అంతేనా???

THIRUVAMOZHI
6-2 MINNIDAI



తి.మొ.(6-2-2)పాశురంలో "ఓ పూర్ణుడా పొమ్ము! తామరలను పోలిన తిరునేత్రములు, ఎర్రని తిరుఅధరములపై చిరుదరహాసం (మమ్మల్ని) కలతపరచగా, మేము నశించడానికే నోచినవారమైతిమి; (అంటూ నాయిక ముఖం త్రిప్పుకోగా, స్వామి ఆమె కేశసౌందర్యాన్ని పొగడగా) నెమలిపింఛము వలె గొప్పదైన కేశపాశము కల స్త్రీలు నీ ప్రేమానుగ్రహానికి పాత్రులైనారు,.. (వారి) చెవిలో వేణునాదము పడి లేచి వచ్చునట్లు, అక్కడకు(వారి దగ్గరకు) పోయి, ఆవులను దూరంగా వదలి (ఆవులకోసమనే మిషతో), వేణువును ఊదుము" అంటున్నారు ప్రణయకోపంతో పరాఙ్ముకనాయిక.

6-2-2














PASURAM
2,3

8-10-2022





తాత్పర్యం అందించిన శ్రీమతి పద్మజగారికి దాసోహమ్

చిత్రాలను అందించిన వారు:
అడియేన్ నంబూరు శిరీష రామానుజ దాసి గుంటూరు








తి.మొ.(6-2-3)పాశురంలో కృష్ణయ్య తాను గోపాలునిగా గోవులకై వేణుగానం చేస్తున్నాను కానీ, స్త్రీలను పిలుచుటకు కాదంటే "(వారున్నచోటికి) పోయి నీ కపటమెరుగని ఆ స్త్రీలకు చెప్పు (ఈ మాటలు); పండిన పండు వంటి నీ ఎర్రని అధరము, తిరునేత్రములు నేడు విలక్షణంగా ఉన్నాయి; గొప్ప విశాలమైన సముద్రాన్ని చిలికిన గొప్పవాని యొక్క ఇంత గొప్పదయను పొందిన.. వెదురు వలె బలమైన విశాలమైన భుజములు కలవారు (ఆ స్త్రీలు) ఎవరో కదా!" అంటున్నారు నాయిక.



6
-
2
-
3





నాయిక ప్రణయకోపంతో ఉన్నదని మధ్యవర్తులతో
చెప్పించాలని చూసిన స్వామి!!
ఎవరా మధ్యవర్తులు? ఏం జరిగింది??

# THIRUVAMOZHI 6-2 MINNIDAI

## PASURAM 4,5

తి.మొ.(6-2-4)పాశురంలో నేను తల్లిదండ్రులకు విధేయుడనై గోవులను మేపుటకు వచ్చాను కానీ స్త్రీలకోసం కాదని స్వామి చెప్పగా "పొడవైన మర్రి ఆకు మీద సప్తలోకాలను ఆరగించి, ఆనాడు (ప్రళయసమయంలో) నీవు పవళించావు; నీ ఆశ్చర్యకర చేష్టితములను పైనున్న నిత్యసూరులు కూడా తెలుసుకోలేరు, ఇక నాకు సాధ్యమా! విల్లువంటి విశాలమైన నేత్రాలు కల స్త్రీలు విహరించిన ఇసుక దిబ్బల చుట్టూ ఉండి ఆవులను మేపిన సమర్థుడవు, మాతో క్రూరమైన(కపటపు) మాటలు చెప్పకు" అంటున్నారు ప్రణయకోపంతో పరాఙ్ముఖనాయిక.







తి.మొ.(6-2-5)పాశురంలో "ఓ పూర్ణుడా! కపటపు మాటలు చెప్పకు, నీ మోసం భూలోకవాసులు, ఊర్ధ్వలోకవాసులు బాగా తెలుసుకున్నారు; ధృఢమైన సుదర్శనమనే నీ ఆజ్ఞానువర్తియైన, అనాదియైన ఆయుధం కలవాడా! నీకు నేనొక విషయం చెప్తాను; నీ ప్రేమానుగ్రహం పొందిన క్రొత్తతేనె వంటి మాటలు కల స్త్రీల హృదయం శిథిలమై ఉండగా మా చిన్నచిలుక(గోరువంక)తోను, పెద్ద చిలుకతోను ఆటలాడకు (వారు నొచ్చుకుంటారు)" అంటున్నారు నాయిక.





6 - 2 - 5




9-10-2022


తాత్పర్యం అందించిన
శ్రీమతి పద్మజగారికి
దాసోహమ్





6 - 2 - 4















ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR



# THIRUVAIMOZHI
# 6-2 MINNIDAI

## PASURAM 6,7

జీవాత్మ
పరమాత్మ

**10-10-2022**

నాయిక ఈ బొమ్మ "నాది" అంటే స్వామి ఎందుకు దానిని తనదంటున్నారు?
నాయిక అన్నయ్యకి తెలుస్తే స్వామి సంగతి ఏమవుతుంది?

తి.మొ.(6-2-6)పాశురంలో "విలాసచేష్టితములు చేసి నా మట్టిబొమ్మను తీసుకుపోయి అల్లరిపనులు చేసినందువల్ల ప్రయోజనము ఒక్కటీ లేదు; మేము (నీతో) స్నేహం చేసాము (కానీ) ఇంతటి గొప్ప అనుగ్రహానికి మేము పాత్రులమౌతామా? ముల్లోకాలకు పట్టమహిషి స్థానమునకు యోగ్యురాళ్ళైన అందగత్తెలు అనేకులున్నారు; ఓ పూర్ణుడా! మా గోష్ఠిలోకి చొచ్చుకు రావద్దు, ఈ పనులు నీకు పిల్లచేష్టలుగా ఉంటాయి" అంటూ స్వామి అల్లరిచేష్టలను అడ్డుకుంటున్నారు నాయిక.



6
-
2
-
7





నాయిక
అన్నదమ్ములు







తి.మొ.(6-2-7)పాశురంలో "నా చేతిలో బొమ్మను అపహరించడం తగినపని కాదు; సముద్రంచే చుట్టబడిన భూమిని ఆరగించిన నిర్మలుడా! మహానుభావా! నీకైనా తప్పు తప్పే! నువ్వు మా గురించి రహస్యాలు చెప్పి ఆడుకుంటున్నావు, అది మా అన్నదమ్ములు విన్నారంటే.. ధర్మమా, పాపమా అని ఆలోచించకా ఒకనాడు కర్ర తీసుకుని తంతారు" అని కృష్ణయ్య కొంటె చేష్టల ఫలితమేమిటో చెప్తున్నారు ఆళ్వార్ నాయిక.



6-2-6



మట్టి బొమ్మ



శ్రీమతే రామానుజాయ నమః
1 శ్రీ వైష్ణవ గోష్ఠిలో ప్రవేశించాలంటే అహంకారంతో ఉండకూడదు నీరు నీరు కలిసిపోయినట్లు కలిసిపోవాలి వారి సమ్మతి కావాలి



**తాత్పర్యం అందించిన శ్రీమతి పద్మజగారికి దాసోహమ్**





**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**



Nappinai piratti and Kannapiran

THIRUVAMOZHI
6-2 MINNIDAI

PASURAM
8,9



తోటలో నాయికను అడ్డుకున్న కొంటె కృష్ణయ్య!
తర్వాత ఏం జరిగింది?
నాయిక ఇసుకగూడును పాడు చేసిన చిలిపి కృష్ణయ్య!! ఎందుకు? ఏమిటి?? ఎలా???
తెలుసుకోవాలంటే....



Sri Nanjeeyar... |



Anudinam.org
Visit
Swami Nampillai

తాత్పర్యం అందించిన శ్రీమతి పద్మజగారికి దాసోహమ్

11-10-2022

తి.మొ.(6-2-8)పాశురంలో - తోటలో తమను బయటకు వెళ్ళనివ్వకుండా అడ్డుగా నిలుచున్న కొంటె కృష్ణయ్యతో "(ప్రళయసమయంలో) సమస్త చేతనాచేతనములను తనలో చేర్చుకుని (ఒకరి కర్మఫలము మరొకరికి) మారిపోకుండా, (ప్రళయానంతరం వారి కర్మానుగుణంగా) సృజించి, (వారి కర్మలు) నీకంటకుండా ఉండి, అద్వితీయమై, సముద్రమంతటి అపరిచ్ఛిన్న కీర్తి కలవాడవై, ప్రకాశించే జ్ఞానాన్ని స్వరూపంగా కలవాడా! నాకు మా చెలికత్తెలు వనవిహారమందు ఆశ కల్పించగా, విహరిద్దామని వచ్చిన మమ్మల్ని నీవు చుట్టుముట్టి అడ్డగిస్తే, దీనిని సహించనివారు ఏమంటారు?" అని తమను అపకీర్తిపాలు చేయకంటున్నారు నాయిక.



6-2-8

తి.మొ.(6-2-9)పాశురంలో- తోటలో తమను అడ్డుకున్న చిలిపి కృష్ణయ్యను పట్టించుకోనట్లుగా నాయిక ఇసుకతో గూళ్ళను చేసుకుంటే, అల్లరి కృష్ణయ్య వాటిని పాడుచేయగా, "ప్రేమతో హృదయం కరిగి, నీ తామరలవంటి విశాలమైన తిరునేత్రముల వలలో పడవేయాలని, మా ఇసుక గూళ్ళను, వండిన చిన్న ప్రసాదమును చూసి నీ తిరుముఖమణ్డలమంతా ప్రకాశించే విధంగా నవ్వి, అంతటితో ఆగక, నిర్దయగా నీ శ్రీపాదములతో చెడగొట్టావు" అంటున్నారు పరాఙ్ముఖశ నాయిక.



LAKKAPIDATHALU



BOMMARILLU








6-2-9










**THIRUVAMOZHI 6-2 MINNIDAI**

నాయిక యొక్క ప్రణయకోపాన్ని పోగొట్టాడా మన కృష్ణయ్య?
ఇది వింటే మాకేంటి అంటారా?

తి.మొ.(6-2-10)పాశురంలో- నాయిక ప్రణయకోపాన్ని పోగొట్టి తాను జయించానన్న తృప్తితో మెరిసిపోతున్న స్వామితో "స్థిరంగా ప్రకాశిస్తున్న కిరీటధారీ! ఇరవైఒక్కసార్లు రాజులను నిర్మూలించి, జయించే పొడవైన పరశు (గొడ్డలి) కలవాడా (పరశురామా)! మునుపు విశాలమైన భూమిని సృజించినవాడా! ఇప్పుడు గోపకులంలో అవతరించిన నీలమాణిక్యము వంటి కాంతి కలవాడా! గోపికలమైన మేము ఎప్పుడూ నీ వలన బాధ పడుతూనే ఉన్నాము" అంటూ మరల స్వామి విశ్లేషం సంభవించునేమో అనే భయంతో ఇలా అంటున్నారు ఆళ్వార్ నాయిక.

తి.మొ.(6-2-11)పాశురంలో "గోపిక అయిన తల్లి (యశోదమ్మ) చేత ఆనాడు నవనీతచౌర్య విషయంలో కోపగింపబడి ఏడుస్తూ, నృత్యం చేసే శ్రీకృష్ణస్వామి విషయంగా కురుకాపురీధీశులైన శ్రీమత్ శఠకోపమునులు స్తుతించిన ద్రావిడ పామాలిక వేయిపాశురాలలో, సాటిలేని ఈ పదిపాశురములు రాగయుక్తంగా, ఆదరంతో అనుసంధించిన వారికి భగవత్ అలాభం అనే దారిద్ర్యం కలుగదు (నిత్య భగవద్గుణానుభవం కలుగును)" అంటూ ఫలశ్రుతిని అనుగ్రహిస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.






6-2-10






**PASURAM 10,11**








**12-10-2022**

తాత్పర్యం అందించిన శ్రీమతి పద్మజగారికి దాసోహమ్






DAMODARA



6-2-11







**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**


యతిరాజనాథవల్లి గోష్ఠి
6-3 నల్ కురవుమ్
6-3 నల్ కురవుమ్


JAYA SRIMANARAYANA
యతిరాజనాథవల్లి గోష్ఠి
తాత్పర్యం అందించిన
శ్రీమతి పద్మజగారికి
దాసోహమ్
అడియేన్ నంబూరు శిరీష
రామానుజ దాసి గుంటూరు
DASOHAM
THIRUVAMOZHI 6-3
NALKURAVUM

**తిరువాయి మొజి*** 6 వ పత్తు - 3. నల్ కురవుం (3473- 3483)

*1. నల్ కురవుం శెల్వుం । నరకుం శువర్గము మాయ్ ।
వెల్ పగైయుం నట్పుం । విడముం అముదము మాయ్ ॥
పల్ వగైయుం పరంద । పెరుమాన్ ఎన్నై ఆళ్వానై ।
శెల్వం మల్గు కుడి । తిరువిణ్ణగర్ కండేనే ॥ (2) 3473
2. కండ ఇన్బం తున్బం । కల క్కంగళుం తేర్ద్రము మాయ్ ।
తండముం తణ్మైయుం । తజ*లుం నిజ*లు మాయ్ ॥
కండుకొళ్ తర్కరియ । పెరుమాన్ ఎన్నై ఆళ్వాన్ ఊర్ ।
తెణ్ తిరై పునల్ శూజ్* । తిరు విణ్ణగర్ నల్ నగరే ॥
3. నగరముం నాడుగళుం । ఞానముం మూడము మాయ్ ।
నిగరిల్ శూజ్* శుడరాయ్ ఇరుళాయ్ । నిలనాయ్ విశుంబాయ్ ॥
శిగర మాడంగళ్ శూజ్* । తిరువిణ్ణగర్ శేరంద పిరాన్ ।
పుగర్ కొళ్ కీర్తి అల్లాల్ ఇల్లై । యావర్కుం పుణ్ణియమే ॥
4. పుణ్ణియం పాపం । పుణర్చ్చి పిరివెన్రు ఇవై యాయ్ ।
ఎణ్ణమాయ్ మరప్పాయ్ । ఉణ్మై యా ఇన్మైయాయ్ అల్లనాయ్ ॥
తిణ్ణ మాడంగళ్ శూజ్* । తిరువిణ్ణగర్ శేరంద పిరాన్ ।
కణ్ణన్ ఇన్నరుళే । కండు కొణ్మిన్ గళ్ కై తవమే ॥
5. కైతవం శెమ్మై । కరుమై వెళు మైయు మాయ్ ।
మెయ్ పొయ్ ఇళమై । ముదుమై పుదుమై పజ* మైయుమాయ్ ॥
శెయిద తిణ్ మదిళ్ శూజ్* । తిరువిణ్ణగర్ శేరంద పిరాన్ ।
పెయ్ ద కావు కండీర్ । పెరుం దేవుడై మూవులగే ॥
6. మూ ఉలగంగళు మాయ్ అల్లనాయ్ । ఉగప్పాయ్ మునివాయ్ ।
పూవిల్ వాజ్* మగళాయ్ తవ్వైయాయ్ । పుగజా*య్ పజి*యాయ్ ॥

దేవర్ మేవిత్తొజుం* । తిరువిణ్ణగర్ చేరంద పిరాన్ ।
పావియేన్ మనత్తే । ఉరైగిన్ర పరం శుడరే ॥
7. పరం శుడర్ ఉడంబాయ్ । అజు*క్కు ప్పదిత్త ఉడంబాయ్ ।
కరందుం తోన్రియుం నిన్రుం । కైతవంగళ్ శెయిదుం ॥ విణ్ణోర్
శిరంగళాల్ వణంగుం । తిరువిణ్ణగర్ చేరందపిరాన్ ।
వరం కొళ్ పాదమల్లాల్ ఇల్లై । యావర్కుం వన్ శరణే ॥
8. వన్ శరణ్ శురర్కాయ్ । అశురర్కు వెం కూర్ద్రము మాయ్ ।
తన్ శరణ్ నిజ*ర్ కీజ్* । ఉలగం వైత్తుం వైయాదుం ॥
తెన్ శరణ్ దిశైక్కు । తిరువిణ్ణగర్ చేరంద పిరాన్ ।
ఎన్ శరణ్ ఎన్ కణ్ణన్ । ఎన్నై ఆళుడై ఎన్నప్పనే ॥
9. ఎన్నప్పన్ ఎనక్కాయ్ । ఇగుళాయ్ ఎన్నై పెర్ద్ర వళాయ్ ।
పొన్నప్పన్ మణియప్పన్ । ముత్తప్పన్ ఎన్ అప్పనుమాయ్ ॥
మిన్నప్పొన్ మదిళ్ శూజ్* । తిరువిణ్ణగర్ చేరంద వప్పన్ ।
తన్నొప్పారిల్ అప్పన్ । తందనన్ తన తాళ్ నిజ*లే ॥
10. నిజ*ల్ వెయ్యిల్ శిరుమై పెరుమై । కురుమై నెడు మైయుమాయ్ ।
శుజ*ల్వన నిర్పన । మర్ద్రుమాయ్ అవై అల్లనుమాయ్ ॥
మజ*లై వాయ్ వండు వాజ్* । తిరువిణ్ణగర్ మన్ను పిరాన్ ।
కజ*ల్ గళ్ అన్రి మర్ద్రోర్ గళై । కణ్ణిలం కాణ్మింగళే ॥
*11. కాణ్మిన్ గళ్ ఉలగీర్ ఎన్రు । కణ్ ముగప్పే నిమిరింద ।
తాళిణై యన్ తన్నై । కురుగూర్ చడగోపన్ శొన్న ॥
ఆణై ఆయిరత్తు । తిరువిణ్ణగర్ పత్తుం వల్లార్ ।
కోణై ఇన్రి విణ్ణోర్కు । ఎన్రుం ఆవర్ కురవర్ గళే ॥ (2) 3483



**THIRUVAIMOZHI 6-3**
**NALKURAVUM**







ఈ దివ్యక్షేత్రాన్ని మన ప్రయత్నం(స్వప్రయత్నం)తో చూడలేము!!!
శ్రీవైకుణ్ఠము కంటే గొప్పదైన క్షేత్రము!! ఎందుకు గొప్పది? ఇంతకూ అది ఏ క్షేత్రము??




తి.మొ.(6-3)నల్ కురవుమ్ అవతారిక:
"ప్రణయకోపంతో ఉన్న పరాఙ్ముఖ నాయిక పట్టుదలన పోగొట్టి, ఆళ్వార్లకు దర్శనమివ్వడానికై తిరువిణ్ణగర్ లో వచ్చి ఆదరంతో వేంచేసి ఉన్న ఉప్పిలియప్పన్ యొక్క గుణములను అనుభవించి ఆ సర్వేశ్వరుని వ్యాపకత్వాన్ని, గుణములను ఈ పాశురాలలో అనుగ్రహిస్తున్నారు"

తి.మొ.(6-3-1)పాశురంలో "దారిద్ర్యము - సంపద; నరకము - స్వర్గము; జయించే ద్వేషము - స్నేహము; విషము - అమృతము, అయినవాడు (ఇటువంటి పరస్పర విరుద్ధమైనవి తన విభూతులుగా కలవాడు), పలువిధాలుగా వ్యాపించి ఉన్న స్వామియై, నన్ను దాసునిగా చేసుకున్న సర్వేశ్వరుని... సంపద మిక్కిలిగా ఉన్న గృహములు కల తిరువిణ్ణగర్ లో దర్శించాను" అంటున్నారు ఆళ్వార్లు.




తి.మొ.(6-3-2)పాశురంలో "కంటికి కనిపించే సుఖ-దుఃఖములు; కలత-ప్రశాంతత; ఆగ్రహము-అనుగ్రహము; వేడిఅగ్ని-చల్లని నీడ అయినవాడు (ఇటువంటి పరస్పర విరుద్ధమైనవి తన విభూతులుగా కలవాడు), తెలుసుకోవడానికి దుర్లభమైన గొప్పవాడు, నన్ను దాసునిగా చేసుకున్న సర్వేశ్వరుడు వేంచేసిన ఊరు.. నిర్మలమై, అలలతో కూడిన జలముచే చుట్టబడిన తిరువిణ్ణగర్ విలక్షణమైన నగరము"

**13-10-2022**

**AVATHARIKA, PASURAM 1,2**




తాత్పర్యం అందించిన శ్రీమతి పద్మజగారికి దాసోహమ్



**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**



THIRUVAMOZHI
6-3
NALKURAVUM

# PASURAM 3,4,5,6



## 14-10-2022












6-3-3

అవాన్తర ప్రళయంలో నశించే లోకాలు, నశించని లోకాలు ఏవి?
దేవతలు ఈ భూమిపై అడుగు పెట్టడానికి ఆలోచిస్తే, ఆ దేవతలకంటే గొప్పవారైన నిత్యసూరులు నిత్యం కొలిచేది ఎవరిని?

తి.మొ.(6-3-3)పాశురంలో "నగరము-పల్లె, జ్ఞానము-అజ్ఞానము, సాటిలేనిదై వ్యాపించి ఉన్న వెలుగు-చీకటి, భూమి-ఆకాశము.. అన్నింటినీ విభూతిగా కలవాడై, పర్వత శిఖరముల వలె ఉన్న భవనాలచే చుట్టబడిన తిరువిణ్ణగర్ లో చేరి ఉన్న ఉపకారకుని యొక్క ఉజ్వలమైన కీర్తి తప్ప ఎవరికీ మరొక ఉజ్జీవన హేతువు లేదు" అని ఒప్పిలియప్పన్ యొక్క గుణాలే అందరికీ ఉత్తారకము అంటున్నారు ఆళ్వార్లు.



పాపం-పుణ్యం





6-3-4

తి.మొ.(6-3-4)పాశురంలో "పుణ్యము-పాపము, సంశ్లేషము-విశ్లేషము, స్మరణ-విస్మరణ, సత్-అసత్ పదార్ధములు ఇవన్నీ విభూతులుగా కలవాడు, వాటి దోషాలు తనకంటనివాడు, ధృఢమైన భవనములచే చుట్టబడిన తిరువిణ్ణగర్ లో చేరి ఉన్న ఉపకారకుడైన శ్రీకృష్ణుని యొక్క భోగ్యమైన కృపయే (అందరి ఉజ్జీవనానికి) కారణం, (శాస్త్రమందు) చూడండి (ఇందు సందేహం లేదు)" అని అనుగ్రహిస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.












6-3-5

తి.మొ.(6-3-5)పాశురంలో "కపటము-ఆర్జవము, నలుపు-తెలుపు, సత్యము-అసత్యము, బాల్యము-వార్ధక్యము, నవీన-ప్రాచీనములు అన్నీ విభూతులుగా కలవాడు నిర్మించిన ధృఢమైన ప్రాకారములచే చుట్టబడిన తిరువిణ్ణగర్ లో చేరి ఉన్న ఉపకారకుడు పెంచిన తోట సుమా! బ్రహ్మాది దేవతలు కల ముల్లోకములు" అంటూ అందరికీ ఆ స్వామే రక్షకుడంటున్నారు ఆళ్వార్లు.

6-3-6







నిత్య సూరులు



ఉపకారకుడు



ముల్లోకములు



తి.మొ.(6-3-6)పాశురంలో "ముల్లోకములు-అంతకంటే వేరయిన నిత్యవిభూతి, అనుగ్రహం-నిగ్రహం, పుష్పవాసిని అయిన లక్ష్మీదేవి- జ్యేష్టాదేవి, కీర్తి-అపకీర్తి(నింద) అన్నీ తన విభూతులుగా కలవాడు, నిత్యసూరులు ఆదరించి సేవించే తిరువిణ్ణగర్ లో చేరి ఉన్న ఉపకారకుడు.. పాపాత్ముడనైన నా మనస్సులో స్థిరముగా ఉన్న పరజ్ఞోతి స్వరూపుడు" అంటున్నారు స్వామి నమ్మాళ్వార్లు.

తాత్పర్యం అందించిన శ్రీమతి పద్మజగారికి దాసోహమ్

ADIYEN NAMBURU SIRISHA
RAMANUJA DASI GUNTUR




THIRUVAMOZHI
6-3 NALKURAVUM

15-10-2022


PASURAM 7,8,9,10,11



6-3-7








కూడని వారిని కూడా తన గుణాలతో ఓడించిన వాడు ఎవరు?
తల్లి, తండ్రి, సఖి, భోగ్యవస్తువులు అన్నీ ఆళ్వార్లకి ఎవరు?
మనకు రక్షకమేది?

తి.మొ.(6-3-7)పాశురంలో "నిరవధిక తేజోమయమైన అప్రాకృత దివ్యతిరుమేని కలవాడు, దోషభూయిష్టమైన లీలావిభూతిని శరీరంగా కలవాడు, అంతర్యామిగా అవ్యక్తంగాను, అవతారాలలో వ్యక్తంగాను ఉండి, కపట వ్యాపారాలు చేసేవాడు, దేవతలు తలలు వంచి నమస్కరించు తిరువిణ్ణగర్ లో చేరి ఉన్న ఉపకారకుని యొక్క శ్రేష్ఠమైన శ్రీపాదములు తప్ప వేరొకటి ఎవరికీ ధృఢమైన ఉపాయం కాదు" అంటున్నారు ఆళ్వార్లు.



6-3-8






తి.మొ.(6-3-8)పాశురంలో "దేవతలకు ధృఢమైన రక్షకుడయి, అసురులకు క్రూరమైన మృత్యువయి, లోకమును తన శ్రీపాదము యొక్క నీడ క్రింద ఉంచి (భక్తులను అనుగ్రహించి), ఉంచకుండా (అభక్తులను నిగ్రహించి) ఉన్నవాడు, దక్షిణదిక్కుకు రక్షగా తిరువిణ్ణగర్ లో చేరి ఉన్న ఉపకారకుడు, నాకు రక్షకుడు, నా కృష్ణయ్య, నన్ను పాలించేవాడు, నా స్వామి" అంటున్నారు స్వామి నమ్మాళ్వార్లు.







KANNAPIRAAN




6-3-9

తి.మొ.(6-3-9)పాశురంలో "నాకు తండ్రియై, సఖియై, నన్ను కన్న తల్లియైనవాడు, బంగారుకొండ, రత్నాలరాశి, ముత్యాలమూట, నాకు స్వామి అయినవాడు, మెరుపు వలె ప్రకాశించే స్వర్ణప్రాకారములచే చుట్టబడిన తిరువిణ్ణగర్ లో చేరి ఉన్న స్వామి, తనతో సాటిలేనివాడైన స్వామి, తన పాదచ్ఛాయను అనుగ్రహించినవాడు" అంటూ తృప్తులౌతున్నారు ఆళ్వార్లు.

6-3-10








తి.మొ.(6-3-10)పాశురంలో "నీడ-ఎండ, అణువు-విభువు, హ్రస్వము(పొట్టి)- దీర్ఘము(పొడుగు), జంగమ-స్థావరములు మొదలైనవిగా అయినవాడు, తత్సంభందిత పరిణామములు లేనివాడు, మధురమైన ఝుంకారములు చేసే తుమ్మెదలు నిత్యవాసం చేసే తిరువిణ్ణగర్ లో మన్నికగా ఉన్న ఉపకారకుని శ్రీపాదములు తప్ప వేరొక రక్షణ కలవారము కాము, (ఈ విషయం) గ్రహించండి" అంటూ నిష్కర్షిస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.

6-3-11








తి.మొ.(6-3-11)పాశురంలో "ఓ లోకులారా చూడండి! అని వాళ్ళ కళ్ళెదురే (త్రివిక్రముడై) పెంచిన శ్రీ పాద ద్వంద్వము కలవానిని గురించి కురుకాపురీధీశులైన శ్రీమత్ శఠకోపమునులు అనుగ్రహించిన భగవదాజ్ఞారూపములైన వెయ్యి పాశురములలో తిరువిణ్ణగర్ పది పాశురములు అధికరించినవారు, సందేహం లేకుండా ఎప్పుడూ నిత్యసూరులచే గౌరవింపబడుదురు" అంటూ ఫలశృతిని అనుగ్రహిస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.




6-4

కురపైయాయ్


6-4

కురపైయాయ్





THIRUVAIMOZHI 6-4 KURAVAI





తాత్పర్యాలను అందించిన వారు




DASOHAM

చిత్రాలను అందించిన వారు



**తిరువాయి మొజి*** 6 వ పత్తు - 4. కురవై ఆయిచ్చియర్ (3484- 3494)


*1. కురవై ఆయిచ్చియ రోడు కోత్తదుం । కున్ర మొన్రు ఏందియదుం ।
ఉరవు నీర్ పొయిగై నాగం కాయం దదుం । ఉట్ పడ మర్ట్రుం పల ॥
అరవిల్ పళ్ళి ప్పిరాన్ తన్ । మాయవినై గళైయే అలర్ట్రి ।
ఇరవు నన్ పగలుం తవిర్ గిలం । ఎన్న కురై నమక్కే ॥ (2)

2. కేయ త్తీంగుజ*ల్ ఊదిర్ట్రుం । నిరై మేయ త్తదుం । కెంద్రై ఒణ్ కణ్
వాశ పూంగుజ*ల్ పిన్నై తోళ్ గళ్ మణం దదుం । మర్ట్రుం పల ॥
మాయక్కోల ప్పిరాన్ తన్ । శెయిగై నినైందు మనం కుజైం*దు ।
నేయత్తోడు కజిం*ద పోదు । ఎనక్కు ఎవ్వులగం నిగరే ॥
3. నిగరిల్ మల్లరై శెర్ట్రదుం । నిరై మేయత్తదుం నీనెడుం కై ।
శిగర మాకళిరు అట్టదుం । ఇవై పోల్వనవుం పిరవుం ॥
పుగర్ కొళ్ శోదిప్పిరాన్ తన్ । శెయిగై నినైందు పులంబి । ఎన్రుం
నుగర వైగల్ వైగ పెర్ట్రేన్ । ఎనక్కెన్ ఇని నోవదువే ॥
4. నోవ ఆయిచ్చి ఉరలోడు ఆర్క్క । ఇరంగిర్ట్రుం । వంజ పెణ్ణై
శావప్పాల్ ఉండదుం । ఊర్ శగడం ఇర చాడియదుం ॥
తేవక్కోల పిరాన్ తన్ । శెయిగై నినైందు మనం కుజైం*దు ।
మేవ క్కాలంగళ్ కూడినేన్ । ఎనక్కెన్ ఇని వేండువదే ॥
5. వేండిత్తేవర్ ఇరక్క వందు పిరందదుం । వీంగు ఇరుళ్ వాయ్ ।
పూండు అన్రనై పులంబ ప్పోయ్ । అంగోరాయ్ కులం పుక్కదుం ॥
కాండల్ ఇన్రి వళరందు । కంజనై తుంజ వంజం శెయిదదుం ।
ఈండు నాన్ అలర్ట్ర పెర్ట్రేన్ । ఎనక్కెన్న ఇకల్ ఉళదే ॥
6. ఇగల్ కొళ్ పుళ్ళై పిళందదుం । ఇమిల్ ఏర్ గళ్ శెర్ట్రదువుం ।
ఉయిర్ కొళ్ శోలై క్కురుందు ఒశిత్తదుం । ఉట్ పడ మర్ట్రుం పల ॥
అగల్ కొళ్ వైయం అళంద మాయన్ । ఎన్నప్పన్ తన్ మాయంగళే ।
పగల్ ఇరా ప్పరవ పెర్ట్రేన్ । ఎనెక్కెన్న మనప్పరిప్పే ॥
7. మనప్పరిప్పోడు । అజు*క్కు మానిడ శాదియిల్ తాన్ పిరందు।
తనక్కు వేండు ఉరుకొండు । తాన్ తన శీర్ట్రత్తినై ముడిక్కుం ॥
పున త్తుజా*య్ ముడిమాలై మార్పన్ । ఎన్నప్పన్ తన్ మాయంగళే ।
నినైక్కుం నెంజుడైయేన్ । ఎనక్కు ఇనియార్ నిగర్ నీణిలత్తే ॥
8. నీణిలత్తొడు వాన్ వియప్ప । నిరై పెరుంబోర్ కళ్ శెయిదు ।
వాణన్ ఆయిరందోళ్ తుణిత్తదుం । ఉట్ పడ మర్ట్రుం పల ॥
మాణియాయ్ నిలం కొండ మాయన్ । ఎన్నప్పన్ తన్ మాయంగళే ।
కాణుం నెంజు ఉడైయేన్ । ఎనక్కిని ఎన్న కలక్కం ఉండే ॥
9. కలక్క ఏజ్* కడల్ ఏజ్* మలై । ఉలగేజుం* కజి*య క్కడాయ్ ।
ఉలక్క తేర్ కొడు శెన్ర మాయముం । ఉట్ పడ మర్ట్రుం పల ॥
వలక్కై ఆజి* ఇడక్కై శంగం । ఇవై ఉడై మాల్ వణ్ణనై ।
మలక్కు నా ఉడై యేర్కు । మారుళ తోయిమ్మణ్ణిన్ మిశైయే ॥
10. మణ్ మిశై ప్పెరుం బారం నీంగ । ఓర్ బారదమా పెరుం పోర్
పణ్ణి । మాయంగళ్ శెయిదు । శేనైయై పాజ్* పడ నూర్ట్రిట్టు ప్పోయ్ ॥
విణ్ మిశైత్తన తామమే పుగ । మేవియ శోదితన్ తాళ్ ।
నణ్ణి నాన్ వణంగ ప్పెర్ట్రేన్ । ఎనక్కు ఆర్ పిరర్ నాయకరే ॥
*11. నాయకన్ ముజు* ఏజు*లగుక్కు మాయ్ । ముజు* ఏజు*లకుం । తన్
వాయకం పుగవైత్తు ఉమిజుం*దు అవైయాయ్ । అవై అల్లను మాయ్ ॥
కేశవ నడిఇణై మిశై । కురుగూర్ చడగోపన్ శొన్న ।
తూయ ఆయిరత్తు ఇప్పత్తాల్ । పత్తరావర్ తువళిన్రియే ॥ (2) 3494

**THIRUVAMOZHI 6-4**
**KURAVAI**

అన్ని కృష్ణ చేష్టితములుండగా ఎందుకు ముందుగా
రాసలీలే చెప్తున్నారు?
నిత్యసూరులు కూడా తమకు సాటిరారు అని
ఎందుకంటున్నారు ఆళ్వార్లు?

తి.మొ.(6-4) కురవైయాయ్ చ్చియర్
అవతారిక: "తనతో సంశ్లేషించిన శ్రీకృష్ణపరమాత్మ
యొక్క గుణచేష్టితములు తాము అనుభవిస్తూ,
మనకు అనుగ్రహిస్తూ, అమితానందభరితులై
తమకే కొరత లేదంటూ తృప్తులవుతున్నారు స్వామి
నమ్మాళ్వార్లు."




తి.మొ.(6-4-1)పాశురంలో "రాసక్రీడలో గోపికలతో
చేతులు జోడించి కూడి ఉన్నది, గోవర్దన గిరోద్ధరణము,
విషపు నీటి మడుగులో కాళీయుని కోపించడము
మొదలైన అనేక చేష్టితములు, శేషశాయి చేసిన
ఆశ్చర్యకరమైన చేష్టితములు సంతోషంతో చెప్పి,
చక్కగా రేయింబవళ్ళు ఎడతెగక అనుసంధిస్తున్న
మనకు కొరతేమున్నది!" అంటున్నారు ఆళ్వార్లు





తి.మొ.(6-4-2)పాశురంలో "మధురమైన
వేణుగానం చేయుట, గోవులను మేపుట, మత్స్యం
వంటి అందమైన తిరునేత్రములు పరిమళభరిత
పుష్పములతో కూడిన కేశములు కల నప్పిన్నై
పిరాట్టి యొక్క భుజములతో సంశ్లేషించుట, ఇంకా
పలుచేష్టితములు చేసే ఆశ్చర్యకర అందమైన
ఉపకారకుడైన శ్రీకృష్ణుని తలచి, మనసు కరిగి, ప్రీతితో
కాలం గడుస్తున్న నాకు ఏ లోకమైనా సాటి అగునా!"
అంటూ ఆనందిస్తున్నారు శ్రీమత్ శఠకోపమునులు.




**తాత్పర్యం అందించిన శ్రీమతి పద్మజగారికి దాసోహమ్**

**చిత్రాలను అందించిన వారు**




**AVATHARIKA**
**PASURAM 1,2**

**16-10-2022**

THIRUVAMOZHI
6-4 KURAVAI


PASURAM
3,4,5



# జై గోవిందా

6-4-3





కువలయ పీడనం





అందమైన, అద్భుతమైన, ఆశ్చర్యకరములైన కృష్ణ చేష్టితములు విందామా!

తి.మొ.(6-4-3)పాశురంలో "(మల్లయుద్ధంలో) సాటిలేని (చాణూరముష్టికులను) మల్లులను సంహరించుట, ఆవులను మేపుట, మిక్కిలి పొడవైన తొండము కల పర్వత శిఖరము వలె ఉన్న గొప్పదైన కువలయాపీడము అనే ఏనుగును నశింపచేయుట ఇటువంటి దివ్యమైన చేష్టితములు చేసే ఉజ్వలమైన తేజస్సు కల ఉపకారకుడైన శ్రీకృష్ణుని ధ్యానించి, జల్పించి, ఆ అనుభవంతోటే కాలమంతా గడిపే భాగ్యాన్ని పొందాను, ఇక నాకు దేనిగురించి దుఃఖించవలసిన పని లేదు" అంటూ తృప్తులౌతున్నారు ఆళ్వార్లు.

17-10-2022






6-4-4






దామోదర



పూ తన సంహారం

శకటాసుర సంహారం





తి.మొ.(6-4-4)పాశురంలో "నొప్పి కలిగేలా గొల్లవనిత (యశోదమ్మ) రోటికి కట్టగా భయపడుట, వంచకి అయిన స్త్రీ (పూతన) చనిపోయేలా పాలు త్రాగుట, దొర్లుతున్న శకటము నశించునట్లు తన్నుట వంటివి... అప్రాకృత దివ్యతిరుమేని కల శ్రీకృష్ణ చేష్టితములను తలచి మనసు కరిగి ఆదరంతో కాలమంతా చేరి ఉన్నాను, ఇకపై నాకేం కావాలి?" అంటూ హృష్టులవుతున్నారు ఆళ్వార్లు.




6-4-5



దేవకి, యశోద



కంసుని సంహారం





తి.మొ.(6-4-5)పాశురంలో "దేవతలు ప్రార్థించగా, (తన)ఇచ్ఛ చేత వచ్చి అవతరించుట, వృద్ధి చెందే (అంతకంతకూ పెరుగుతున్న) చీకటిలో, (కంసభయంతో) తల్లి దేవకీదేవి పట్టుకొని ఏడవగా, వెళ్ళి అక్కడ అద్వితీయమైన గోకులంలో ప్రవేశించుట, (కంసునికి) తెలియకుండా దాగి పెరుగుట, కంసుడు నశించునట్లు వంచన చేసిన చేష్టితములు ఇక్కడ నేను అనుసంధించే భాగ్యాన్ని పొందాను, నాకే దుఃఖము లేదు" అంటూ ఆనందిస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.

స్వామివారికి దాసోహం



అడియేన్ నంబూరు శిరీష రామానుజ దాసి గుంటూరు



THIRUVAMOZHI
6-4 KURAVAI





6 - 4 - 6




BAKASURA VADH









కృష్ణుడుకి కోపమా!! ఆ కోపం తీరడానికి ఏం చేసాడు? పరాత్పరుడ్ని గుర్తించక, దేవతాంతరములను ఆశ్రయించిన బాణాసురునికేమయింది?

తి.మొ.(6-4-6)పాశురంలో "యుద్ధమునకు వచ్చిన బకాసురుని (నోటిని)చీల్చుట, మూపురములు కల వృషభములను సంహరించుట, ఎత్తైన కొమ్మలతో సమృద్ధమైన కురున్ద వృక్షమును (ఆవేశించిన అసురుని) విరుచుట మొదలైన పలు చేష్టితములు, విశాలమైన భూమిని కొలచిన మాయావి అయిన నా స్వామి చేసిన ఆశ్చర్యకర చేష్టితములను పగలు-రాత్రి స్తుతించే భాగ్యాన్ని పొందిన నాకు ఏ మనోదుఃఖమూ లేదు" అంటున్నారు ఆళ్వార్లు.

తి.మొ.(6-4-7)పాశురంలో "(భక్తుల దుఃఖమును చూసి),మనసులో బాధతో హేయమైన మనుష్యజాతియందు తాను అవతరించి, తనకిష్టమైన రూపాన్ని స్వీకరించి, తాను (ఆశ్రిత విరోధి నిరసనతో) తన కోపాన్ని తీర్చుకొన్నవాడు, అందమైన తులసిమాలను కిరీటముపై, వక్షస్థలం పైన కలవాడు, నా స్వామి అయిన కణ్ణన్ యొక్క ఆశ్చర్యకర చేష్టితములను ధ్యానించే మనస్సు కల నాకు ఈ విశాలమైన భూమియందు సాటియైన వారు లేరు" అంటూ ఆనందభరితులవుతున్నారు స్వామి నమ్మాళ్వార్లు.



6 - 4 - 7










తి.మొ.(6-4-8)పాశురంలో "విశాలమైన భూలోకంలోనివారు, స్వర్గలోకంలోనివారు ఆశ్చర్యపడే విధంగా సేనలతో నిండిన గొప్పయుద్ధం చేసి బాణాసురుని యొక్క వేయి భుజములను ఛేదించుట మొదలైన పలు చేష్టితములు.. బ్రహ్మచారియై భూమిని స్వీకరించిన మాయావి నా స్వామి యొక్క ఆశ్చర్యకర చేష్టితములను అనుభవించే మనసున్నవాడిని, నాకు ఇక ఏ కలత(అజ్ఞానం) ఉండదు" అంటున్నారు ఆళ్వార్లు.


PASURAM 6,7,8

తాత్పర్యం అందించిన శ్రీమతి పద్మజగారికి దాసోహమ్








6 - 4 - 8









18-10-2022

# THIRUVAMOZHI 6-4 KURAVAI







బ్రాహ్మణ పుత్రులను పరమపదం నుండి
తీసుకురావడంలోని ఆంతర్యమేమిటి?
ఇది వింటే మాకేంటి అంటారా! ఐతే ఆలస్యమెందుకు!
రండి




6-4-9

తి.మొ.(6-4-9)పాశురంలో "ఒకే తీరుగా సప్తసముద్రాలు, సప్తపర్వతాలు, సప్తలోకాలు వెనుకపడే విధంగా నడిపించి, రథంతో సహా (బ్రాహ్మణ పుత్రుల కొరకు) పూర్తిగా (పరమపదం) చేరిన ఆశ్చర్యకర వృత్తాంతము మొదలైన ఎన్నో చేష్టితములు... కుడి శ్రీహస్తమందు చక్రమును, ఎడమ శ్రీహస్తమందు శంఖమును కల నీలమేఘవర్ణుడైన శ్రీకృష్ణుని ఆనందింప చేయుచున్న (స్తుతించే)నాలుక కల నాకు ఈ భూలోకమందు ఎవరూ సాటిలేరు" అంటూ ఆనందిస్తున్నారు ఆళ్వార్లు.

## PASURAM
## 9,10,11




6-4-10

తి.మొ.(6-4-10)పాశురంలో "భూమి యొక్క గొప్పభారం తీరేలా అద్వితీయమైన భారతము అనే గొప్పయుద్ధము చేసి, మాయచేసి, సేనలను నశించు విధంగా చేసి, తర్వాత వెళ్ళి తన దివ్యతేజస్సునందు ప్రవేశించునట్లు చేసిన శ్రీకృష్ణపరమాత్మ శ్రీచరణములను ఆశ్రయించే భాగ్యాన్ని పొందిన నాకు ఇతరులెవరూ నియమించేవారు లేరు" అంటూ సంతృప్తులవుతున్నారు స్వామి నమ్మాళ్వార్లు.

## 19-10-2022

తాత్పర్యం అందించిన శ్రీమతి
పద్మజగారికి దాసోహమ్





6-4-11

తి.మొ.(6-4-11)పాశురంలో "సప్తలోకములకు సంపూర్ణ నాయకుడై, ఆ సప్తలోకములను (ప్రళయసమయంలో) తన ఉదరమందు ప్రవేశింప చేసి, ఉంచి, (ప్రళయానంతరం) బయల్పరచి, అవి అన్నీ తానే అయ్యి, (వాటి దోషాలు తనకంటక) అవి కానివాడు అయిన కేశవుని శ్రీపాదద్వంద్వముపై కురుకాపురీధీశులైన శ్రీమత్ శఠకోపమునులు అనుగ్రహించిన పవిత్రమైన వేయిపాశురాలలో ఈ పదిపాశురముల చేత దోషములు లేని (వేరే అవతారలపైకి మనసు పోని) కృష్ణభక్తులవుతారు" అంటూ ఫలశృతిని కృప చేస్తున్నారు.
ఆళ్వార్, యెమ్బెరుమానార్, జీయర్, ఆచార్య దివ్య తిరువడిగళే శరణమ్🙏




యతిరాజనాథవల్లి గోష్ఠి
6-5
తువళిల్
6-5
తువళిల్






**JAYA SRIMANNAARAYANA**

**THIRUVAIMOZHI 6-5 TUVALIL**



**PALLANDU**




**PALLANDU**





Sri Nanjeeyar... |



Anudinam.org Visit

Swami Nampillai



SrivaishNava guruparamparai - ... Visit

vadakku thiruveedhi pillai |



# DASOHAM


తాత్పర్యం అందించిన
శ్రీమతి పద్మజగారికి
దాసోహమ్

చిత్రాలను అందించిన వారు:
అడియేన్ నంబూరు శిరీష
రామానుజ దాసి గుంటూరు



*1. తువళిల్ మామణి మాడం ఓంగు । తులైవిల్లి మంగలం తొజుం*
ఇవళై । నీరిని అన్నైమీర్ । ఉమక్కు ఆశై ఇల్లై విడుమినో ॥
తవళ ఒణ్ శంగు శక్కరం ఎన్రుం । తామరై తడం కణ్ ఎన్రుం ।
కువళై ఒణ్ మలర్ కణ్ గళ్ నీర్ మల్గ । నిన్రు నిన్రు కుమురుమే ॥ (2) 3495
2. కుమురుం ఓశై విజ* ఒలి । తులైవిల్లి మంగళం కొండు పుక్కు ।
అముద మెన్ మొజి*యాళై । నీర్ ఉమక్కు ఆశై ఇని అగర్త్రినీర్ ॥
తిమిర్ కొండాలొత్తు నిర్కుం । మర్త్రు ఇవళ్ తేవతేవ పిరాన్ ఎన్రే ।
నిమియుం వాయొడు కంగళ్ నీర్ మల్గ । నెక్ ఒశిందు కరైయుమే ॥
3. కరైకొళ్ పైం బొజి*ల్ తణ్ పణై । తులైవిల్లి మంగలం కొండుపుక్కు ।
ఉరైక్కొళ్ ఇన్ మొజి*యాళై । నీర్ ఉమక్కు ఆశై ఇని అదర్త్రినీర్ ॥
తిరైకొళ్ పౌవత్తు చేరంద దుం । తిశై ఞాలం తావి అళందదుం ।
నిరైకళ్ మేయత్తదుమే పిదర్త్రి । నెడుం కణ్ నీర్ మల్గ నిర్కుమే ॥
4. నిర్కుం నాన్ మరై వాణర్ వాజ్* । తులైవిల్లి మంగలం కండపిన్ ।
అర్కమొన్రుం అర ఉరాళ్ । మలిందాళ్ కండీ రివళ్ అన్నై మీర్ ॥
కర్కుం కల్వి ఎల్లాం । కరుం కడల్ వణ్ణన్ కణ్ణపిరాన్ ఎన్రే ।
ఒర్క మొన్రుం ఇలళ్ । ఉగందు గందు ఉళ్ మగిజుం*దు కుజై*యుమే ॥

5. కుజై*యుం వాళ్ ముగత్తు ఏజై*యై । తులై విల్లి మంగలం కొండుపుక్కు ।
ఇజై* కొళ్ శోది శెంతామరై క్కణ్ పిరాన్ । ఇరుందమై కాట్టినీర్ ॥
మజై* పెయ్ తాలొక్కుం కణ్ణనీరినొడు । అన్రు తొట్టుం మైయాందు । ఇవళ్
నుజై*యుం శిందై యుళ్ అన్నై మీర్ । తొజుం* అత్తిశై ఉర్త్రు నోక్కియే ॥
6. నోక్కుం పక్కమెల్లాం । కరుంబొడు శెన్నెలోంగు శెందామరై ।
వాయక్కుం తం పొరునల్ । వడకరై వణ్ తులై విల్లి మంగలం ॥
నోక్కుమేల్ అత్తిశై యల్లాల్ । మరు నోక్కిలళ్ వైగల్ నాడొరుం ।
వాయిక్కొళ్ వాశగముం । మణి వణ్ణన్ నామమే ఇవళ్ అన్నైమీర్ ॥
7. అన్నైమీర్ అణి మా మయిల్ । శిరుమాన్ ఇవళ్ నమ్మై కైవలిందు ।
ఎన్న వార్త్తై యుం కేట్కురాళ్ । తులైవిల్లి మంగలం ఎన్రల్లాల్ ॥
మున్నం నోర్త్ర విదికొలో । ముగిల్ వణ్ణన్ మాయంగొలో । అవన్
శిన్నముం తిరునామముం । ఇవళ్ వాయనగళ్ తిరుందవే ॥
8. తిరుందు వేదముం వేళ్వియుం । తిరుమా మగళిరుందాం । మలిందు
ఇరుందు వాజ్* పొరునల్ । వడగరై వణ్ తులై విల్లి మంగలం ॥
కరుం తడం కణ్ణి కైతొజు*ద । అన్నాళ్ తొడంగి ఇన్నాళ్ దొరుం ।
ఇరుందు ఇరుందు అరవింద లోశన । ఎన్రెన్రే నైందు ఇరంగుమే ॥
9. ఇరంగి నాడొరుం వాయ్ వెరీ ఇ । ఇవళ్ కణ్ణనీర్ గళ్ అలమర ।
మరంగళుం ఇరంగుం వగై । మణివణ్ణవో ఎన్రు కూవుమాల్ ॥
తురంగం వాయ్ పిళందాన్ ఉరై । తులై విల్లి మంగలమెన్రు । తన్
కరంగళ్ కూప్పి త్తొజుం* । అవ్వూర్ తిరునామం కర్త్ర తర్పిన్నై యే ॥
10. పిన్నై కొల్ నిలం మామగళ్ కొళ్ । తిరుమగళ్ కొళ్ పిరందిట్టాల్ ।
ఎన్న మాయంగొలో । ఇవళ్ నెడుమాల్ ఎన్రే నిన్రు కూవుమాల్ ॥
మున్ని వందు అవన్ ఇన్రిరుందు రైయుం । తులై విల్లి మంగలం ।
శెన్నియాల్ వణంగుం । అవ్వూర్ తిరునామం । కేట్పట్టదు శిందైయే ॥
*11. శిందై యాలుం శొల్లాలుం శెయ్ గైయి నాలుం । దేవ పిరానైయే ।
తందై తా ఎన్రు అడైంద । వణ్ కురుగూర్ అవర్ శడగోపన్ ॥
ముందై ఆయిరత్తుళ్ ఇవై । తులై విల్లి మంగలత్తై శొన్న!
శెం తమిజ్* పత్తుం వల్లార్ । అడిమై శెయివార్ తిరుమాలుక్కే ॥ (2) 3505



# THIRUVAIMOZHI 6-5 THUVALIL




"ఇక మీరెన్ని చెప్పినా ఆమె వినేస్థితిలో లేదు, ఆమెను వదిలెయ్యండి" అంటున్న చెలికత్తె! తల్లి మాత్రం దిగులు పడుతుంది...
కానీ మొక్కై వంగనిది, మానై వంగుతుందా!!!
అసలు ఏం జరిగింది? తెలుసుకోవాలంటే...

## 6-5 AVATHARIKA











తల్లి



నాయిక



చెలికత్తెలు

**తాత్పర్యం అందించిన శ్రీమతి పద్మజగారికి దాసోహమ్**



తి.మొ.(6-5)తువళిల్ అవతారిక: ఆళ్వార్లు గత రెండు తి.మొ.లలో శ్రీకృష్ణపరమాత్మ వైభవాన్ని మానసికంగా అనుభవించి, ఇక ప్రత్యక్ష సంశ్లేషాన్ని కోరి, పిరాట్టి అవస్థను పొంది తిరుతొలైవిల్లిమఙ్గళమ్ దివ్యక్షేత్రంలోని అరవిందలోచనన్, దేవప్పిరాన్ ల పరంగా అత్యంత ఈడుబాటును పొంది శిథిలాంతఃకరణులై ఉండగా, నాయిక తల్లి ఆమెను వారింప ప్రయత్నించగా,
"చిరకాలంగా పరమాత్మ పట్ల అభినివేశం కలిగి ఉన్న ఈమెను ఇకపై మరలించుట అసాధ్యము అని, నాయిక యందు ఆశను వదులుకొమ్మని" నాయిక చెలికత్తె తిరుతాయార్లతో పలుకుటను అనుగ్రహిస్తున్నారు చెలికత్తె(తోళ్రిమార్) అవస్థలో స్వామి నమ్మాళ్వార్లు.










6 - 5 - 1








## AVATHARIKA PASURAM 1

తి.మొ.(6-5-1)పాశురంలో "ఓ తల్లులారా! దోషము లేని గొప్ప రత్నములతో నిర్మింపబడిన గృహములతో వర్ధిల్లే తిరుతొలైవిల్లిమఙ్గళమ్ అనే దివ్యక్షేత్రానికి నమస్కరించే ఈమెపై మీకు ఆశ వద్దు, ఇకపై ఈమెను (మరలించాలనే మీ ప్రయత్నం) వదిలేయండి; తెల్లని అందమైన శంఖము, చక్రము అనీ,.. తామరలవంటి విశాలమైన తిరునేత్రములు అనీ (స్మరిస్తూ), (తనయొక్క) నల్లని కలువపుష్పముల వంటి తిరునేత్రముల నిండా నీరు నింపుకుని ఉండి-ఉండీ లోలోపలే కుమిలిపోతోంది" అంటున్నారు నాయికతల్లితో ఆమె చెలికత్తె.



ADIYEN NAMBURU SIRISHA
RAMANUJA DASI GUNTUR

**20-10-2022**





THIRUVAIMOZHI
6-5 TUVALIL

ఆళ్వార్ నాయిక మాటలు ఎటువంటివి?
అసలే ఆ అరవిందలోచనుని మోహించి ఉన్న నాయికను ఉత్సవాల సమయంలో తీసుకొచ్చారు తిరుత్తొలవిల్లిమజ్జళమునకు... ఆపై ఏమైంది?




తి.మొ.(6-5-2)పాశురంలో "ఉత్సవంలో వేదఘోషలు, ఇతర ధ్వనులు అన్నీ కలసిపోయి పెద్ద కోలాహలధ్వని కల తిరుతొలైవిల్లి మజ్జలమునకు (నాయికను) తీసుకొనిపోయి ప్రవేశించి, అమృతము వలె భోగ్యమైన మాటలు కల ఈమె(పరాఙ్కుశనాయిక)ను మీకు ఆశలేకనే, మీరే వదిలివేసారు; ఈమె నిశ్చేష్టురాలై ఉండి ఇంకా... దేవాదిదేవుడు అంటూ జల్పించే అధరములతో, కళ్ళనిండా నీరు నిండి, శిథిలురాలై, పరవశమై, కరిగిపోతున్నది" అంటున్నారు నాయిక స్నేహితురాలు.

PASURAM
2,3



తి.మొ.(6-5-3)పాశురంలో "(తామ్రపర్ణి) నదీతీరమున వ్యాపించి ఉన్న విశాలమైన తోటలు, చల్లని కొలనులు కల తిరుతొలైవిల్లి మజ్జలమునకు తీసుకుపోయి, ఈ మధురభాషిణి ని, మీరు మీకు ఆశలేకనే వదులుకున్నారు; (పరమాత్మ) అలలతో కూడిన (పాల)సముద్రమును చేరుట, దిక్కులతో కూడిన భూమిని సునాయాసంగా కొలుచుట, ఆవులను మేపుట.. ఇవన్నీ జల్పిస్తూ విశాలమైన తిరునేత్రముల నిండా నీరు నిండి (నాయిక స్తబ్దురాలై) ఉన్నది" అంటున్నారు నాయిక చెలికత్తె.







THIRUVAMOZHI
6-5 TUVALIL

# PASURAM 4,5,6,7

తి.మొ.(6-5-4)పాశురంలో "నిత్యమైన చతుర్వేదాలు అభ్యసించే శ్రీవైష్ణవులు వసించే తిరుతులైవిల్లిమఙ్గలమ్ చూసిన తర్వాత స్త్రీత్వమర్యాదను (విధేయురాలై ఉండుట) కొంచెమైనా పొందుటలేదు, ఓ తల్లులారా! (మర్యాదను)అతిక్రమిస్తున్న ఈమెను చూసారా! అభ్యసించిన మాటలతో శ్యామసముద్రవర్ణుడైన శ్రీకృష్ణుడినే చెప్తుంది, కొంచెం కూడా బిడియం లేని ఈమె సంతోషించి- సంతోషించి, మదిలో ప్రీతిని పొంది శిథిలమవుతున్నది" అంటున్నారు నాయికచెలి.




6-5-4

తి.మొ.(6-5-5)పాశురంలో "(మృదు స్వభావ కారణంగా) శిథిలురాలైన ముగ్ధమోహన మోము కల చంచలురాలైన ఈమెను తిరుతులైవిల్లిమఙ్గలమ్ తీసుకువెళ్ళి ఆభరణతేజస్సుతో పుణ్డరీకాక్షుడు ఉన్న విధము చూపించారు, అది మొదలు వర్షధారవంటి కన్నీళ్ళతో భ్రమించి, ఈమె మునిపోతున్న మనస్సుతో ఆ దిక్కునే తదేకంగా చూస్తూ నమస్కరిస్తున్నది" అంటున్నారు నాయికచెలికత్తె.




6-5-5

తి.మొ.(6-5-6)పాశురంలో "ఓ తల్లులారా! ఎటు చూసినా చెరుకుతోను, ఎర్రధాన్యంతోను, ఎత్తుగా పెరిగే ఎర్రతామరలతోను సమృద్ధమై, చల్లని తిరుతామ్రపర్ణి నదియొక్క ఉత్తరతీరమందున్న అందమైన తిరుతులైవిల్లిమఙ్గలమ్ చూసిన మీదట, ఆ దిక్కు తప్ప మరొకదానిని చూడదు, ప్రతి నిత్యమూ ఈమె నోటి వెంట వచ్చే మాటలు మణివర్ణుని తిరునామములే" అంటున్నారు నాయికచెలి.



6-5-6

తి.మొ.(6-5-7)పాశురంలో "ఓ తల్లులారా! అందమైన గొప్ప నెమలి వలె, చిన్నలేడి వలె ఉన్న ఈమె మన చేయి దాటిపోయి తిరుతులైవిల్లిమఙ్గలమ్ అన్న మాట తప్ప మరేమాటా వినడంలేదు; పూర్వపు నోముల ఫలమో, నీలమేఘవర్ణుని మాయలో కానీ... ఆ స్వామి చిహ్నములు, తిరునామములు ఈమె నోటిలో తిరుగుతున్నాయి" అంటున్నారు నాయిక స్నేహితురాలు.

## 22-10-2022

తాత్పర్యం అందించిన శ్రీమతి పద్మజగారికి దాసోహమ్




6-5-7

# THIRUVAIMOZHI
# 6-5 TUVALIL

ఇంతకూ నాయిక ఎవరు? శ్రీదేవియా?,
భూదేవియా??, నీళాదేవియా???!
ఈ పాశురాలు వింటే, సేవిస్తే ఏమిటి ఫలం??

తి.మొ.(6-5-8)పాశురంలో "సుశిక్షితమైన వేదము, యాగము, శ్రేష్ఠమైన లక్ష్మి(సంపద) సమృద్ధమై, శోభిల్లుతున్నది మరియు తామ్రపర్ణి నది ఉత్తర గట్టున ఉన్నది అయిన అందమైన తిరుతులైవిల్లిమఙ్గలమునకు... నల్లని విశాలమైన తిరునేత్రములు కల ఈమె(పరాఙ్కుశనాయిక) నమస్కరించిన ఆనాటి నుండి ఈనాటి వరకు.. ఉండి-ఉండీ అరవిన్దలోచనా! అంటూనే శిథిలురాలై దుఃఖిస్తున్నది" అంటూ నాయిక శైథిల్యాన్ని చెప్తున్నారు చెలికత్తె.




**23-10-2022**

తి.మొ.(6-5-9)పాశురంలో "బాధపడుతూ, ప్రతిదినము జల్పిస్తూ, ఈమె కన్నీరు కారుస్తూ, చెట్లు కూడా దుఃఖించేలా.. మణివర్ణుడా! అని అరచి పిలుస్తున్నది; గుర్రమై వచ్చిన కేశి యొక్క నోటిని చీల్చిన స్వామి నిత్యవాసం చేస్తున్న తిరుతులైవిల్లిమఙ్గలమ్ అంటూ ఆ దివ్యదేశ తిరునామము చెప్పి తన చేతులు జోడింటి నమస్కరిస్తున్నది" అంటూ పరాఙ్కుశనాయిక చేసే త్రివిధకైంకర్యములు చెప్తున్నారు చెలి.




**తాత్పర్యం అందించిన శ్రీమతి పద్మజగారికి దాసోహమ్**


తి.మొ.(6-5-10)పాశురంలో "నప్పిన్నై పిరాట్టియో, గొప్పదైన భూమి పిరాట్టియో, శ్రీమహాలక్ష్మియో అవతరించిందా, ఏమాశ్చర్యము! ఈమె అత్యంత వ్యామోహశీలీ అంటూ తదేకంగా మొరపెట్టుకుంటుంది; ముందే వచ్చి ఆ స్వామి నిత్యవాసం చేస్తున్న తిరుతులైవిల్లిమఙ్గలమును శిరస్సు వంచి నమస్కరిస్తున్నది, ఆ దివ్యదేశ తిరునామమును వినుటయందే మనసు (ఆసక్తి) కలిగి ఉంది" అంటున్నారు నాయిక స్నేహితురాలు.




**PASURAM 8,9,10,11**


తి.మొ.(6-5-11)పాశురంలో "మనసా వాచా కర్మణా ఆ దేవాదిదేవుడినే తండ్రిగా-తల్లిగా స్వీకరించిన, అందమైన కురుకాపురికి నిర్వాహకులు అయిన శ్రీమత్ శఠకోపమునులు సుందరమైన ద్రవిడభాషలో అనుగ్రహించిన అనాదియైన వేయిపాశురాలలో తిరుతులైవిల్లిమఙ్గలమునకు చెందిన ఈ పది పాశురములు అభ్యసించినవారు శ్రియఃపతికి కైంకర్యం చేసే భాగ్యాన్ని పొందుతారు" అంటూ ఫలశృతిని కృప చేసారు.




**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**




యతిరాజనాథవల్లి గోష్ఠి
6-6
మాలుక్కు
6-6
మాలుక్కు







ASMAD
GURUBHYO
NAMAHA

SRIMATHE
RAMANUJAYA
NAMAHA







PADMAJA
GARIKI
DASOHAM

ADIYEN
NAMBURU
SIRISHA
RAMANUJA DASI
GUNTUR



DASOHAM



*1. మాలుక్కు । వైయ మళంద మణాళర్కు ।
నీలక్కరు నిర । మేగని యా యర్కు ॥
కోల శెంతామరై । కణ్ణర్కు । ఎన్ కొంగలర్
ఏల క్కుజ*లి । ఇజం*దదు శంగే ॥ (2) 3506
2. శంగు విల్ వాళ్ తండు । శక్కర కైయర్కు ।
శెంగనివాయ్ । శెయ్య తామరై కణ్ణర్కు ॥
కొంగలర్ తణ్ణం తుజా*య్ । ముడియానుక్కు । ఎన్
మంగై ఇజం*దదు । మామై నిరమే ॥
3. నిరంగరి యానుక్కు । నీడుల కుండ ।
తిరం గిళర్ వాయ్ । శిరు క్కళ్వర వర్కు ॥
కరంగియ శక్కర । కై యవనుక్కు । ఎన్
పిరంగిరుం కూందల్ । ఇజం*దదు పీడే ॥
4. పీడుడై నాన్ ముగనై । పడై త్తానుక్కు ।
మాడుడై వైయం । అళంద మణాళర్కు ॥
నాడుడై మన్నర్కు । త్తూదు శెల్ నంబిక్కు । ఎన్
ప్పాడుడై అల్గుల్ । ఇజం*దదు పణ్ బే ॥
5. పణ్బుడై వేదం । పయంద పరనుక్కు ।
మణ్ పురై వైయం । ఇడంద వరాగర్కు ॥
తెణ్ పునల్ పళ్లి । ఎం దేవ పిరానుక్కు । ఎన్
కణ్బునై కోదై । ఇజం*దదు కర్పే ॥
6. కర్పగ క్కావన । నల్ పల తోళర్కు ।
పొర్ శుడర్ కున్రన్న । పూం తణ్ ముడియర్కు ॥
నర్పల తామరై । నాణ్ మలర్ కైయర్కు । ఎన్
విర్పురువ క్కొడి । తోర్ట్రదు మెయ్యే ॥
7. మెయ్యమర్ పల్ గలన్ । నన్ కణిందానుక్కు ।
పై అరవిననై । పళ్ళి ఇనానుక్కు ॥
కై యొడు కాల్ శెయ్య । కణ్ణపిరానుక్కు । ఎన్
తైయల్ ఇజం*దదు । తన్నుడై చ్చాయే ॥

8. శాయ క్కురుందం । ఒశిత్త తమియర్కు ।
మాయ చ్చగడ । ముదైత్త మణాళర్కు ॥
పేయప్పిణం పడ । పాలుణ్ పిరానుక్కు । ఎన్
వాశ క్కుజ*లి । ఇజం*దదు మాణ్బే ॥
9. మాణ్ బమై కోలత్తు । ఎమ్మాయ క్కుర ళర్కు ।
శేణ్ శుడర్ కున్రన్న । శెం జుడర్ మూర్తిక్కు ॥
కాణ్ పెరుం తోర్ట్రత్తు । ఎం కాకుత్త నంబిక్కు । ఎన్
పూణ్ పునై మెన్ములై । తోర్ట్రదు పొర్పే ॥
10. పొర్పమై నీణ్ముది । పూం తణ్ తుజా*యర్కు ।
మర్పొరు తోళుడై । మాయ ప్పిరానుక్కు ।
నిర్పన పల్ ఉరువాయ్ । నిర్కు మాయర్కు । ఎన్
కర్పుడై యాట్టి । ఇజం*దదు కట్టే ॥
*11. కట్టెజి*ల్ శోలై । నల్ వేంగడ వాణనై ।
కట్టెజి*ల్ తెన్ కురుగూర్ । శడగోపన్ శొల్ ॥
కట్టెజి*ల్ ఆయిరత్తు । ఇప్పత్తుం వల్లవర్ ।
కట్టెజి*ల్ వానవర్ । పోక ముణ్బారే ॥ (2) 3516









నాయకుడైన స్వామి తన అందంతో, గుణాలతో నాయికను ఎలా కొల్లగొట్టాడు?
ఆళ్వార్ నాయిక తల్లి తన బిడ్డ ఏమేమి పోగొట్టుకున్నది చెప్తున్నారు!

# THIRUVAIMOZHI 6-6 MALUKKU

(6-6) మాలుక్కు అవతారిక: గత తి.మొ. తువళిల్ లో పరాఙ్కుశనాయికకు ప్రాప్యత్వర పెరిగినప్పటికీ, భగవదనుభవం సిద్ధించకపోవుటచేత కృంగి, కృశించి ఆభరణాదులు జారిపోతున్నాయి అంటూ నాయిక తల్లి చెప్తున్నట్లు తాయ్ మార్ అవస్థలో స్వామి నమ్మాళ్వార్లు ఈ పాశురాలను అనుగ్రహించారు.

6-6 AVATHARIKA






RAMA, VIBHISHANA



# AVATHARIKA, PASURAM 1

తి.మొ.(6-6-1)పాశురంలో "ఆశ్రిత వ్యామోహం కలవాడై భూమిని కొలిచిన నాయకుడు, దట్టమైన నల్లని కాంతితో కూడిన మేఘము వంటి వర్ణము కలవాడు, అందమైన ఎర్రని తామరలను పోలిన తిరునేత్రములు కలవాడు అయిన త్రివిక్రముని ఆశపడి, తేనెలూరే పుష్పములతో అలంకరింపబడి యాలకుల వలె పరిమళభరితమైన కేశములు కల నా కుమార్తె తన కంకణములను జారవిడుచుకున్నది" అంటున్నారు నాయిక తల్లి.



మేఘం వంటి వర్ణము కలవాడు









యాలుకలు



బలి చక్రవర్తి




6-6-1




1) త్రివిక్రముడు గా 3దివ్యదేశాలు
1.శీర్గాళి 24వదివ్యదేశం , స్వామి ఎడమ పాదం పైకి ,ఎడమ చేతి వ్రేలు పైకి తో దర్శనము ఇస్తారు కుడి పాదము వైకుంఠ ఏకాదశి రోజు దర్శింప చేస్తారు
2. తిరుక్కోవలూర్ 73 వదివ్యదేశం లో స్వామి కుడి పాదం పైకి దర్శనమిస్తారు
2. తిఱుఊఱగమ్ 81 వ దివ్యదేశము స్వామి తిరు పాదము మధ్యకు ఉంచి దర్శనము ఇస్తారు




తాత్పర్యం అందించిన శ్రీమతి పద్మజగారికి దాసోహమ్



10-11-2022

PICS CREDIT

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR



**THIRUVAIMOZHI 6-6 MALUKKU**

తి.మొ.(6-6-2)పాశురంలో "శ్రీపాఞ్చజన్యము అనే శంఖము, శార్ఙ్గము అనే విల్లు, నన్దకము అనే ఖడ్గము, కౌమోదకి అనే గద, సుదర్శనము అనే చక్రమును శ్రీహస్తమునందు కలవాడు, ఎర్రని దొండపండు వంటి తిరుఅధరములు ఎర్రని తామరలు పోలిన తిరునేత్రములు కలవాడు, తేనెలతో కూడిన చల్లనైన అందమైన తులసిని తన కిరీటమందు ధరించినవాడు అయిన సర్వేశ్వరుని కొరకు నా కుమార్తె అందమైన తన శరీరకాంతిని పోగొట్టుకున్నది" అంటున్నారు తిరుతాయార్ అవస్థలో ఆళ్వార్.







2) శ్రీ పాంచజన్యము -శంఖము
శార్ఙ్గము- విల్లు
నన్దకము- ఖడ్గము
కౌమోదకి- గద
సుదర్శనము-చక్రము





**6-6-2**

**10-11-2022**

తి.మొ.(6-6-3)పాశురంలో "ఉజ్వలమైన శ్యామలవర్ణుడు, విశాలమైన లోకములు ఆరగించిన విధమును సూచించే తిరుఅధరములు కల అఘటితఘటనా సామర్ధ్యం కల ఆ చిన్నదొంగ, తిరుగుతున్న సుదర్శనమును శ్రీహస్తమునందు ధరించిన  వటపత్రశాయి కొరకు దట్టమైన దీర్ఘమైన కేశపాశము కల నా కుమార్తె తన గొప్పతనము(మహిమ)ను పోగొట్టుకున్నది" అంటున్నారు నాయిక తల్లి.



**6-6-3**




**PASURAM 2,3,4**







తి.మొ.(6-6-4)పాశురంలో "గొప్పవాడైన చతుర్ముఖుని కూడా సృజించినవాడు, ధనము కల భూమిని కొలిచిన నాయకుడు, దేశాలను పాలించే రాజులకు (పాణ్డవులకు) దౌత్యం చేసిన పూర్ణుడైన పాణ్డవదూతకు వశపడి విశాలమైన జఘన ప్రదేశం కల నా కుమార్తె తన అసాధారణ స్వభావాన్ని పోగొట్టుకున్నది" అంటున్నారు తిరుతాయార్ అవస్థలో ఆళ్వార్.



**6-6-4**

పాండవ దూత



చతుర్ముఖ బ్రహ్మ








తాత్పర్యం అందించిన శ్రీమతి పద్మజగారికి దాసోహమ్


THIRUVAIMOZHI 6-6
MALUKKU


అందానికే వన్నె తెచ్చే నాయిక! సర్వగన్ధః అన్నవిధంగా నాయకుడు!! మరి అటువంటి నాయిక తన సౌందర్యాన్ని ఎలా పోగొట్టుకుంది?

## 6-6-5







VARAHA

తి.మొ.(6-6-5)పాశురంలో "తత్త్వప్రతిపాదన అనే మంచి స్వభావం కల వేదమును ఉపదేశించిన పరాత్పరుడు, మట్టితో నిండిన భూమిని విడదీసిన వరాహస్వామి, నిర్మలమైన మహార్ణవమునందు పవళించిన సర్వేశ్వరుని ఆశపడి కళ్ళు తిప్పుకోలేని ఆకర్షణీయమున మాల కల మా అమ్మాయి తన జ్ఞానమును పోగొట్టుకున్నది" అంటున్నారు నాయిక తల్లి.















## 11-11-2022

తి.మొ.(6-6-6)పాశురంలో "కల్పవృక్షము యొక్క తోటలవలె ఉన్న విలక్షణమైన పలు భుజములు కలవాడు, ఉజ్వలమైన బంగారు పర్వతము వలె ఉన్న అందమైన కిరీటము కలవాడు, అందమైన అనేక తామరపుష్పముల వంటి శ్రీహస్తములు కలవాడు అయిన స్వామి కొరకు ధనస్సువంటి కనుబొమలు కలది, తీగ వంటి నా కుమార్తె తన శరీరమును కోల్పోయింది" అంటూ నాయిక తల్లి విచారిస్తున్నది.

## 6-6-6

## PASURAM 5,6,7,8








తి.మొ.(6-6-7)పాశురంలో "తిరుమేనియందు అమరికతో అనేక ఆభరణాలు అందంగా అలంకరించుకున్నవాడు, విశాలమైన పడగలు కల ఆదిశేషుని పర్యంకం(పడక)గా పవళించిన శేషశాయి, ఎర్రని శ్రీహస్తములు శ్రీపాదములు కలవాడైన కణ్ణపిరాన్ కొరకు నా కుమార్తె తన లావణ్యమును పోగొట్టుకున్నది" అంటున్నారు నాయిక తల్లి.

## 6-6-7







తాత్పర్యం అందించిన శ్రీమతి పద్మజగారికి దాసోహమ్

ADIYEN NAMBURU SIRISHA
RAMANUJA DASI GUNTUR

పూతన సంహారం








6-6-8







తి.మొ.(6-6-8)పాశురంలో "గురువింద వృక్షాన్ని క్రిందపడేలా పడదోసిన అసహాయవీరుడు, శకటాసురుడు నశించేలా తన్నిన నాయకుడు, పూతనను శవమై పడేలా దాని స్తన్యమును ఆరగించిన ఉపకారకుడైన శ్రీకృష్ణపరమాత్మ విషయమై పరిమళభరిత కేశపాశము కల నా బిడ్డ తన స్త్రీత్వమును పోగొట్టుకున్నది" అంటున్నారు నాయిక తల్లి.

## తిరువాదిర్రై శుభాకాంక్షలు




THIRUVAIMOZHI
6-6 MALUKKU

**PASURAM 9,10,11**

తిరుమల శ్రీనివాసుడు ఎందుకు నిల్చుని ఉంటాడు?!!
ఇది వింటే మాకేంటి అంటారా! ఫలశృతి?!!


తి.మొ.(6-6-9)పాశురంలో "అందమైన అలంకారంతో అమరిఉన్న ఆశ్చర్యకర చేష్టితుడైన మన వామనమూర్తికి,
ఎత్తైన ప్రకాశవంతమైన పర్వతము వంటి కాంతి కల త్రివిక్రమమూర్తికి,
అందరూ దర్శించే విధంగా అంతులేని అవతారవైభవం కల నా కాకుత్సకుల పూర్ణుడైన శ్రీరామచంద్రమూర్తికి... వశపడి ఆభరణాలంకృతమైన మృదుస్తనములు కల నా కుమార్తె తన అందాన్ని పోగొట్టుకున్నది" అంటున్నారు నాయిక తల్లి.






6-6-9











తి.మొ.(6-6-10)పాశురంలో "సౌందర్యభరితమైన పొడవైన కిరీటమును స్పృహణీయమైన చల్లని తులసిమాలను ధరించిన పరాత్పరునికి, మల్లులతో యుద్ధము చేసాన భుజములు కల అతిమానుష చేష్టితములు చేసే ఉపకారకుడైన శ్రీకృష్ణావతారానికి, జంగమ-స్థావరరూపాలైన అన్ని పదార్థములకు అంతర్యామియై ఉన్న ఆశ్చర్యభూతుడైన సర్వస్మాత్పరునికి వశపడిన బుద్ధిమంతురాలైన నా కుమార్తె లోకమర్యాదను పోగొట్టుకున్నది" అంటున్నారు నాయిక తల్లి.






6-6-10











12-11-2022

తి.మొ.(6-6-11)పాశురంలో "పరిమళభరితమైన అందమైన తోటలు కల విలక్షణమైన వేంకటాద్రికి స్వామియైన శ్రీనివాసుని గురించి, అందమైన ప్రాకారాలతో చుట్టబడిన దక్షిణదిక్కున ఉన్న ఆళ్వార్ తిరునగరికి నిర్వాహకులైన శ్రీమత్ శఠకోపమునులు అనుగ్రహించిన శబ్దపూర్తికల వేయిపాశురాలలో ఈ పదిపాశురములను అభ్యసించినవారు అప్రతిహతమైన నిత్యసూరుల భోగమును (నిత్యమాన కైంకర్యమును) అనుభవిస్తారు" అంటూ ఫలశృతిని కృప చేస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.









6-6-11



తాత్పర్యం అందించిన
శ్రీమతి పద్మజగారికి
దాసోహమ్



ADIYEN NAMBURU SIRISHA
RAMANUJA DASI GUNTUR




6-7 ఉణ్ణమ్ శోఱుమ్

6-7 ఉణ్ణమ్ శోఱుమ్




BOMMALA NALAYIRAM



జయ శ్రీమన్నారాయణ





అస్మత్ గురుభ్యోనమః



పెనుమాక

శ్రీమతే రామానుజాయ నమః








6-7 ONNUM SORUM



తాత్పర్యం అందించిన శ్రీమతి పద్మజగారికి దాసోహమ్



చిత్రాలను అందించిన వారు: అడియేన్ నంబూరు శిరీష రామానుజ దాసి గుంటూరు

## తిరువాయి మొజి* 6 వ పత్తు - 7. ఉణ్ణుం శోరుం (3517- 3527)

*1. ఉణ్ణుం శోరుం పరుగునీర్ । తిన్నుం వెర్త్రిలైయుం ఎల్లాం -
కణ్ణన్ । ఎం పెరుమాన్ ఎన్రెన్రే । కణ్ గళ్ నీర్ మల్గి ॥
మణ్ణినుళ్ అవన్ శీర్ । వళ మిక్క అవన్ ఊర్ వినవి ।
తిణ్ణం ఎన్ ఇళమాన్ పుగుం ఊర్ । తిరుక్కోళూరే ॥ (2) 3517
2. ఊరుం నాడుం । ఉలగముం తన్నైప్పోల్ । అవనుడైయ -
పేరుం తార్ గళుమే పిదర్త్ర । కర్పువాన్ ఇడరి ॥
శేరుం నల్ వళం శేర్ । పజ*న తిరు క్కోళూర్కే ।
పోరుం గొళ్ ఉరైయిూర్ । కొడియేన్ కొడి పూవైగళే ॥

3. పూవై పైం కిళిగళ్ । పందు తూదై పూం పుట్టిల్ గళ్ ।
యావైయుం తిరుమాల్ । తిరు నామంగళే కూవి ఎజుం* ॥ ఎన్
పావైపోయ్ ఇని । తణ్ పజ*న త్తిరు క్కోళూర్కే ।
కోవై వాయ్ తుడిప్ప । మజై* కణ్ణొడు ఎన్ శెయ్యుంగొలో ॥
4. కొల్లై ఎన్ బర్ కొలో । గుణం మిక్కనళ్ ఎన్బర్ కొలో ।
శిల్లైవాయ్ పెండుగళ్ । ఆయర్ శేరి ఉళ్ళారుం ఎల్లే ॥
శెల్వం మల్గి అవన్ కిడంద । తిరుక్కోళూర్కే ।
మెల్లిడై నుడంగ । ఇళమాన్ శెల్ల మేవినళే ॥
5. మేవినైందు నైందు విళై యాడల్ ఉరాళ్ । ఎన్ శిరు -
తేవి పోయ్ । ఇని తన్ తిరుమాల్ । తిరు క్కోళూరిల్ ॥
పూవియల్ పొజి*లుం । తడముం అవన్ కోయిలుం కండు ।
ఆవియుళ్ కుళిర । ఎంగనే ఉగక్కుం గొల్ ఇన్రే ॥
6. ఇన్రెనక్కు ఉదవాదు అకన్ర । ఇళమాన్ ఇనిప్పోయ్ ।
తెన్ దిశై తిలద మనైయ । తిరు క్కోళూర్కే -
శెన్ర ॥ తన్ తిరుమాల్ తిరుక్కణ్ణుం । శెవ్వాయుం కండు ।
నిన్ర నిన్ర నైయుం । నెడుం కణ్ గళ్ పనిమల్గవే ॥
7. మల్గునీర్ కణ్ణొడు । మైయల్ ఉర్త్ర మనత్తన ళాయ్ ।
అల్లు నన్ పగలుం । ఎన్ర అజై*త్తు ఇనిప్పోయ్ ॥
శెల్వం మల్గి అవన్ కిడంద । తిరు క్కోళూర్కే ।
ఒల్గి ఒల్గి నడందు । ఎంగనే పుగుంగొల్ ఒశిందే ॥
8. ఒశింద నుణ్ ఇడైమేల్ । కైయిై వైత్తు నొందు నొందు ।
కశింద నెంజిన ళాయ్ । కణ్ణనీర్ తుళుంబ చెల్లుంగొళ్ ॥
ఒశింద ఒణ్ మలరాళ్ కొజు*నన్ । తిరు క్కోళూర్కే ।
కశింద నెంజిన ళాయ్ । ఎమ్మై నీత్త ఎం కారిగైయే ॥
9. కారియం నల్లన గళ్ । అవై కాణిల్ ఎన్ కణ్ణనుక్కు ఎన్ర ।
ఈరి యాయ్ ఇరుప్పాళ్ । ఇదెల్లాం కిడక్క ఇని ప్పోయ్ ॥
శేరి పల్ పజి* తూవి ఇరైప్ప । త్తిరుక్కోళూర్కే ।
నేరిజై* నడందాళ్ । ఎమ్మై ఒన్రుం నినై త్తిలళే ॥
10. నినైక్కిలేన్ దైవంగాళ్ । నెడుం గణ్ ఇళమాన్ ఇనిప్పోయ్ ।
అనైత్తు ఉలగు ముడైయ । అరవిందలోశన నై ॥

తినైత్తు అనైయుం విడాళ్ । అవన్ శేర్ తిరు క్కోళూర్కే ।
మనైక్కు వాన్ పజి*యుం । నినైయాళ్ శెల్ల వైత్తనళే ॥
*11. వైత్తమా నిదియాయ్ । మదుశూదనై యే అలర్త్రి ।
కొత్తలర్ పొజి*ల్ శూజ్* । కురుగూర్ చడగోపన్ శొన్న ॥
పత్తు నూర్త్రుళ్ ఇప్పత్తు । అవన్ శేర్ తిరుక్కోళూర్కే ।
శిత్తం వైత్తు ఉరైప్పార్ । తిగజ్* పొన్నులగు ఆళ్వారే ॥ (2) 3527





# THIRUVAIMOZHI 6-7 UNNUM SORUM



తి.మొ.(6-7-1)పాశురంలో "తినే అన్నం, త్రాగే నీరు, వేసుకునే తాంబూలం అన్నీ నా స్వామి అయిన శ్రీకృష్ణుడే అని అంటూ కన్నుల వెంట నీరు ప్రవహిస్తూ ఉండగా, ఈ భూమిమీద స్వామి గుణాలు ఎక్కువగా ఉన్న ఊరును గురించి ప్రశ్నిస్తూ.., ఖచ్చితంగా నా చిట్టితల్లి ప్రవేశించే ఊరు తిరుక్కోళూరే" అంటూ తన కుమార్తె స్వభావాన్ని బట్టి నిశ్చయించుకున్నారు నాయిక తల్లి.

మనకు తినేది- తిండి, త్రాగేది- నీరు, వేసుకునేది- తాంబూలమ్ అయితే... నాయికకు ఇవన్నీ ఏమిటి?? నాయిక తిరుక్కోళూరే వెళ్ళి ఉంటుంది అని తల్లి ఎందుకనుకుంటుంది?

**AVATHARIKA, PASURAM 1**

**13-11-2022**











6-7 అవతారిక
















తి.మొ.(6-7) ఉణ్ణమ్ శోఱుమ్ అవతారిక: గత తి.మొ. మాలుక్కులో తన కుమార్తె ఆ పరమాత్మ వ్యామోహంలో ఆభరణాదులను జారవిడుచుకున్నది అంటూ దుఃఖించారు నాయికతల్లి. అలా దుఃఖిస్తూ తల్లి, బంధువులు అందరూ మోహపడిపోయి ఉండగా,.. తల్లి ద్వారా పరమాత్మ నామానుసంధానం విన్న నాయిక తెలివి వచ్చి, ఆ స్వామికై వెతుకుతూ అందరినీ విడచి స్వామి కొరకు తిరుక్కోళూర్ వెళ్ళిపోయారు. తల్లికి తెలివి వచ్చాక, కుమార్తె కనపడకపోయేసరికి, ఆమె మీద ప్రేమతో ఒంటరిగా వెళ్ళిన నాయికను గురించి ఈ పాశురాలలో తల్లడపడుతున్నారు తల్లి.







తాత్పర్యం అందించిన శ్రీమతి పద్మజగారికి దాసోహమ్

ADIYEN NAMBURU SIRISHA
RAMANUJA DASI GUNTUR




THIRUVAIMOZHI
6-7 ONNUMSORUM



చిన్నపిల్లలు బొమ్మలతో ఆడి ఆనందిస్తారు! మరి మన చిన్నారి నాయిక దేనితో ఆనందిస్తున్నారు?

తి.మొ.(6-7-2)పాశురంలో "ఊరు, దేశము, లోకము కూడా తమవలె ఆ పరమాత్మ తిరునామములను, తిరుమాలలను జల్పించునట్లుగా చేసి, దాటలేని లోకమర్యాదను కూడా అతిక్రమించి, విలక్షణమైన సంపదతో కొలనులతో కూడి ఉన్న తిరుక్కోళూర్ కే చేరినటువంటి... పాపాత్మురాలనైన నా యొక్క తీగ వంటి కుమార్తె తిరిగి వస్తుందా? చిలుకలారా చెప్పండి" అంటూ ప్రశ్నిస్తున్నారు నాయిక తల్లి.


**PASURAM 2,3**












తల్లి







6-7-2











**14-11-2022**

తి.మొ.(6-7-3)పాశురంలో "పూవై అనే పక్షి, పచ్చని చిలుకలు, బంతి, గురుగులు (లక్కపిడతలు), పూలసజ్జ మొదలైనవన్నీ కాకుండా ఆ శ్రియఃపతి తిరునామములనే పలుకుతూ ఉజ్జీవిస్తున్న నా చిన్నారి ఇకపై చేరేది చల్లని పొలములు కల తిరుక్కోళూర్ కే, దొండపండు వంటి తన అధరములు చలించేలా వర్షధార వంటి కన్నీటి నేత్రాలతో ఏమి చేస్తున్నదో?!" అంటూ ఆటవస్తువులు కలిగించే ఆనందం కూడా భగవన్నామంలోనే పొందే తన చిన్నారిని గురించి తల్లి విచారిస్తున్నారు.









6 - 7 - 3



తల్లి



తాత్పర్యం అందించిన శ్రీమతి పద్మజగారికి దాసోహమ్

**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**



108 దివ్య దేశాలు

తల్లి అసలెందుకు నాయికను గురించి బెంగ పడుతుంది?
అసలు పురుషార్థమేమిటి? ఆస్వామిని సేవించడమేనా!!

తి.మొ.(6-7-4)పాశురంలో "ఐశ్వర్యాభివృద్ధితో ఉన్న, ఆ వైత్తమానిధి పెరుమాళ్ పవళించిన తిరుక్కోళూర్ కే మృదువైన తన నడుము వణికేలా నా చిట్టితల్లి వెళ్ళాలని నిశ్చయించింది... (ఇది చూసి) తగవులు పెట్టుకునే నోటిధాటి ఉన్న ఈ ఊరి స్త్రీలు, ప్రక్కఊరి స్త్రీలు నా చిన్నారిని గుణహీనురాలంటారో! గుణాధికురాలంటారో!" అంటూ దిగులు పడుతున్నార నాయిక తల్లి.




THIRUVAIMOZHI
6-7
UNNUMSORUM



Wikimedia Commons
Visit
File:Thirukkolur Vaithamanithi Perumal...



temple@dinamalar
Visit
Vaithamanidhi Perumal



6-7-4

ADIYEN
NAMBURU SIRISHA
RAMANUJA DASI
GUNTUR

ఈ ఊరి స్త్రీలు పక్క ఊరి స్త్రీలు





తల్లి



చిన్నారి శ్రీదేవి





తి.మొ.(6-7-5)పాశురంలో "(స్వామి కళ్యాణగుణాలలో) మునిగి, శిథిలమై, ఆడుకోవాలని కూడా కోరుకోని నా (చిన్నారి) శ్రీదేవి వెళ్ళి ఇక తన శ్రియఃపతి యొక్క తిరుక్కోళూర్ లో ప్రవేశించి... పుష్పించడమే స్వభావముగా కల తోటలను, సరస్సులను, ఆ స్వామి కోవెలను చూసి తన మనసు లోపల చల్లబడి ఇప్పుడు ఎంతగా సంతోషిస్తున్నదో కదా!" అనుకుంటున్నారు నాయిక తల్లి.



6-7-5



Indus.heartstrings
Visit
Indus.heartstrings: Thirukolur Penpillai...

తల్లి



16-11-2022

తాత్పర్యం అందించిన శ్రీమతి పద్మజగారికి దాసోహమ్

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR

PASURAM 4,5

# PASURAM 6,7

# THIRUVAIMOZHI 6-7 ONNUM SORUM

వయస్సులో చిన్నవారైనా భగవదభిముఖులైనవారిని గౌరవించాలా?!ఆచార్యులు - శిష్యులను పొగడవచ్చా?!

తి.మొ.(6-7-6)పాశురంలో "ఇప్పుడు నన్ను నిస్సహాయంగా విడిచిపోయిన నా చిన్నారి ఇక వెళ్ళి దక్షిణదిక్కుకు తిలకము వంటి తిరుక్కోళూర్ లో ప్రవేశించి తన శ్రియఃపతి యొక్క తిరునేత్రములు, ఎర్రని తిరుఅధరములు దర్శించి, కన్నులలో ఆనందభాష్పాలు నిండగా మిక్కిలి సంతోషిస్తున్నది" అంటూ తన బిడ్డ పొందే ఆనందాన్ని చెప్తున్నారు నాయిక తల్లి.

తి.మొ.(6-7-7)పాశురంలో "నీరు నిండిన కళ్ళతో, భ్రమించిన మనసుతో విలక్షణమైన రేయింబవళ్ళు వ్యామోహశీలి అని పిలుస్తూ ఇంకా, సంపద వృద్ధి చెందే ఆ స్వామి పవళించిన తిరుక్కోళూరుకే (శిథిలమైన కారణంగా) ఒంగి మెల్లమెల్లగా నడచి ఏ విధంగా ప్రవేశిస్తుందో కదా!" అంటూ నాయికను గరించి దిగులుపడుతున్నారు.

16-11-2022












6-7-6

తల్లి
















నీరు నిండిన కళ్ళ తో





నాయిక





6-7-7






తాత్పర్యం అందించిన శ్రీమతి పద్మజగారికి దాసోహమ్





THIRUVAIMOZHI 6-7
ONNUM SORUM







తి.మొ.(6-7-8)పాశురంలో "(సంశ్లేషకారణంగా) వాడి ఉన్న అందమైన పుష్పవాసిని (కోళూరువల్లి నాచ్చియార్)కి ప్రియుడైనవాడు (వైత్తమానిధి పెరుమాళ్) ఉన్న తిరుక్కోళూరుకు ఆర్ద్రత నిండిన మనసుతో మమ్మల్ని విడచిన నా కుమార్తె,.. ఒంగి ఉన్న సన్నని నడుముపై చేయు ఉంచుకుని మిక్కిలి కష్టపడుతూ ఆర్ద్రమైన మనసుతో కనుల నిండా నీటితో ఎలా చేరుతుందో!" అంటూ బెంగపడుతున్నారు పరాఙ్కుశ నాయిక తల్లి.

16-11-2022

తి.మొ.(6-7-9)పాశురంలో "సిద్ధం చేయబడిన మంచివాటిని (చందన-కుసుమాదులను) చూసి ఇవి నా కృష్ణయ్యకే అనే ఆర్తి కలదైన ఈమె ఇవన్నీ వదలి, ఇక ఊరివాళ్ళు అనేక దోషాలు చెప్పి నిందిస్తున్నా, విలక్షణమైన ఆభరణాలు కల ఈమె తిరుక్కోళూరుకే వెళ్ళి, మమ్మల్ని కొంచెం కూడా తలవడం లేదు" అంటూ విచారిస్తున్నారు తల్లి.










6-7-8





తల్లి





సన్నని
నడుము


PASURAM
8,9



చందనం



కృష్ణయ్య




తాత్పర్యం అందించిన శ్రీమతి పద్మజగారికి దాసోహమ్



6-7-9



విలక్షణమైన
ఆభరణాలు
కలిగిన నాయక



ADIYEN NAMBURU
SIRISHA RAMANUJA
DASI GUNTUR









తల్లి





**THIRUVAIMOZHI 6-7**
**ONNUM SORUM**

తి.మొ.(6-7-11)పాశురంలో "స్థాపించిన గొప్ప నిధి వంటి మధుసూదనుని ఆర్తితో జల్పించి, పూలగుత్తులచే వికసించిన తోటలచే చుట్టబడిన ఆళ్వార్ తిరునగరికి నిర్వాహకులైన శ్రీమత్ శఠకోపమునులు అనుగ్రహించిన పదివందల(వెయ్యి)లో ఈ పదిపాశురాలను ఆ పరమాత్మ వేంచేసిన తిరుక్కోళూరు యందే మనసు నిలిపి సేవించినవారు ఉజ్వలమైన పరమపదమునందు (భగవద్గుణములను) అనుభవిస్తారు" అంటూ ఫలశృతిని కృప చేస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.

17-11-2022

అసలైన నిధి ఏమిటి? ఎక్కడుంది?
ఇది విన్నవారికి, చదివిన వారికి కలుగు ఫలితమేమిటి?

తి.మొ.(6-7-10)పాశురంలో "ఓ దేవతలారా! (ఈ దుఃఖమును) సహించలేను, విశాల నేత్రములు కల నా చిన్నారి సకల లోకములను కలిగిన పుణ్డరీకాక్షుని ఒక్క క్షణము కూడా విడచి ఉండలేక ఆ స్వామి వేంచేసిన తిరుక్కోళూరుకు వెళ్ళాలని నిశ్చయించింది, కులానికి వచ్చే గొప్పనిందను కూడా లక్ష్యపెట్టట్లేదు" అంటున్నారు నాయిక తల్లి.

**PASURAM 10,11**











తల్లి




పుండరీ కాక్షుడు






విశాల నేత్రములు
కల చిన్నది



6-7-10












మాధవుడు



తాత్పర్యం
అందించిన శ్రీమతి
పద్మజగారికి
దాసోహమ్

nidhi



6-7-11

ADIYEN
NAMBURU
SIRISHA
RAMANUJA
DASI GUNTUR

పరమపదము











యతిరాజనాథవల్లి గోష్ఠి
6-8
పౌన్నులగు
6-8
పౌన్నులగు










అస్మత్ గురుభ్యోనమః

శ్రీమతే రామానుజాయ నమః








6-8 PONNULAGU

తాత్పర్యాలు అందించిన

PADMAJA
GARIKI
DASOHAM



చిత్రాలను అందించిన వారు

ADIYEN
NAMBURU
SIRISHA
RAMANUJA DASI
GUNTUR



DASOHAM



*1. పొన్నులగు ఆళీరో । పువని ముజు*దు ఆళీరో ।
నన్నల పుళ్ళినం గాళ్ । విన్రై యాట్టియేన్ ఇడందేన్ ॥
మున్నుల గంగళ్ ఎల్లాం పడైత్త । ముగిల్ వణ్ణన్ కణ్ణన్ ।
ఎన్నలం కొండ పిరాన్ తనక్కు । ఎన్ని లైమై ఉరైత్తే ॥ (2) 3528
2. మై అమర్ వాళ్ నెడుంగణ్ । మంగైమార్ మున్బు ఎన్ కై ఇరుందు ।
నెయ్యమర్ ఇన్ అడిశిల్ । నిచ్చల్ పాలొడు మేవీరో ॥
కై అమర్ శక్కరత్తు । ఎన్ కనివాయ్ పెరుమానై కండు ।
మెయ్యమర్ కాదల్ శొల్లి । క్కిళిగాళ్ విరైందు ఓడివందే ॥
3. ఓడివందు ఎన్ కుజ*ల్ మేల్ । ఒళి మామలర్ ఊదీరో ।
కూడియ వండినం గాళ్ । కురు నాడుడై ఐవర్ గట్కాయ్ ॥
ఆడియ మా నెడుందేర్ పడై । నీరెజ* శెర్ర పిరాన్ ।
శూడియ తణ్ తుళవం ఉండ । తూమదు వాయ్ గళ్ కొండే ॥
4. తూమదు వాయ్ గళ్ కొండు వందు । ఎన్ ముల్లైగళ్ మేల్ తుంబికాళ్ ।
పూమదు ఉణ్ణ చెల్లిల్ । విన్రై యేనై ప్పొయ్ శెయిదు అగన్ర ॥
మా మదువార్ తణ్ తుజా*య్ ముడి । వానవర్ కోనై కండు।
యా మిదువో తక్కవారు । ఎన్న వేండుం కండీర్ నుంగట్కే ॥
5. నుంగట్కు యా నురైక్కేన్ వమ్మిన్ । యాన్ వళర్త కిళిగాళ్ ।
వెం గణ్ పుళ్ళూరుందు వందు । విన్రై ఏనై నెంజం కవరంద ॥
శెం గణ్ కరు ముగిలై । శెయ్య వాయ్ చ్చెజుం* కర్పగత్తై ।
ఎంగు చెన్రాగిలుం కండు । ఇదువో తక్కవారు ఎన్మినే ॥

6. ఎన్నున్న మాల్ మార్వన్ । ఎన్ కరుం పెరుమాన్ ఎన్ కణ్ణన్ ।
తన్ మన్ను నీళ్ కజ*ల్ మేల్ । తణ్ తుజా*య్ నమక్కన్రి నల్ కాన్ ॥
కన్ మిన్ గళన్రు ఉమ్మై యాన్ । కర్పియా వైత్త మార్ర౦ శొల్లి ।
శెన్ మిన్ గళ్ తీవినై ఏన్ । వళర్త శిరు పూవైగళే ॥
7. పూవైగళ్ పోల్ నిరత్తన్ । పుండరీకం గళ్ పోలుం కణ్ణన్ ।
యావయుం యావరుమాయ్ । నిన్ర మాయన్ ఎన్నాజి* ప్పిరాన్ ॥
మావైవల్ వాయ్ పిళంద । మదుశూదర్కు ఎన్ మార్ర౦ శొల్లి ।
పావైగళ్ తీర్ కిర్టిరే । విన్రై యాట్టియేన్ పాశరవే ॥
8. పాశర వెయిది ఇన్నే । విన్రైయేన్ ఎనై యూజి*నైవేన్ ।
ఆశరు తూవి వెళ్ళై క్కురుగే । అరుళ్ శెయిదు ఒరునాళ్ ॥
మాశరు నీల చ్చుడర్ ముడి । వానవర్ కోనై కండు ।
ఏశరు నుమ్మై అల్లాల్ । మరు నోక్కిలళ్ పేర్తు మర్రే ॥
9. పేర్తు మర్రోర్ గళై కణ్ । విన్రై యాట్టియేన్ నాన్ ఒన్రిలేన్ ।
నీర్ తిరై మేల్ ఉలవి । ఇరై తేరుం పుదావి నంగాళ్ ॥
కార్ తిరళ్ మాముగిల్ పోల్ । కణ్ణన్ విణ్ణవర్ కోనై కండు ।
వార్త్తైగళ్ కొండరుళి ఉరై యీర్ । వైగల్ వంది రుందే ॥
10. వందిరుందు ఉమ్ముడైయ । మణి చ్చేవలుం నీరుం ఎల్లాం ।
అందరం ఒన్రుమిన్రి । అలర్ మేల్ అశైయుం అన్నంగాళ్ ॥
ఎం తిరుమార్వర్కు ఎన్నై । ఇన్న వారు ఇవళ్ కాణ్మిన్ఎన్రు ।
మందిరత్తు ఒన్రు ఉణర్తి ఉరైయీర్ । మరు మార్ర౦గళే ॥
*11. మార్ర౦గళ్ ఆయిందు కొండు । మదుశూద పిరాన్ అడిమేల్ ।
నార్ర౦ గొళ్ పూం పొజి*ల్ శూజ్* । కురుగూర్ చడగోపన్ శొన్న ॥
తోర్ర౦గళ్ ఆయిరత్తుళ్ । ఇవైయుం ఒరు పత్తుం వల్లార్ ।
ఊర్ర౦గణ్ నుణ్ మణర్ పోల్ । ఉరుకా నిర్పర్ నీరాయే ॥ (2) 3538




స్వామి నమ్మాళ్వార్ దివ్య తిరువడిగలే శరణం


**THIRUVAIMOZHI 6-8 PONNULAGU**

తి.మొ.(6-8-1)పాశురంలో "మంచి స్నేహము కల పక్షులారా! బంగారం వంటి స్పృహణీయమైన పరమపదమును అనుభవించండి, లీలావిభూతిని కూడా పరిపూర్ణంగా అనుభవించండి (పాలించండి); పాపాత్మురాలనైన నేను యాచిస్తున్నాను.. పూర్వము లోకాలన్నింటినీ సృష్టించిన నీలమేఘశ్యాముడైన కృష్ణయ్య, నా గుణాలను అపహరించుకు పోయిన ఉపకారకుడైన ఆ స్వామికి నా స్థితిని చెప్పండి" అంటూ పక్షులను ప్రార్థిస్తున్నారు పరాఙ్కుశ నాయిక.

ఆచార్యులను ఎందుకు ఆశ్రయించాలి?


తి.మొ.(6-8) పొన్నులగు అవతారిక: తిరుక్కోళూరుకు బయలుదేరిన పరాఙ్కుశ నాయిక శక్తిలేక మార్గమధ్యంలోని ఉద్యానవనంలో ఉండి, అక్కడ ఉన్న పక్షులను శ్రియఃపతి వద్దకు ఆ స్వామి యొక్క ఐకరస్యాన్ని (ఆశ్రితులతో కలసి ఉండి ప్రేమించే గుణాన్ని) గుర్తుచేయమని దూతప్రేషణ చేస్తున్నారు.

**AVATHARIKA, PASURAM 1**




**6-8 AVATHARIKA**

18-11-2022



SRIYAHPATHI



పక్షులు



ఉద్యానవనం లో నాయిక






నీల మేఘ వర్ణుడు



పరంపదం






పక్షులతో దూత ప్రేషణ



ఆచార్య దివ్య తిరువడిగలే శరణం








**6-8-1**

తాత్పర్యం అందించిన శ్రీమతి పద్మజగారికి దాసోహమ్

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR





THIRUVAIMOZHI
6-8 PONNULAGU

PASURAM
2,3

పరమాత్మను ఆశ్రయించడానికి ముందుగా ఆచార్యులను ఆశ్రయించాలా!?

తి.మొ.(6-8-2)పాశురంలో "ఓ చిలుకలారా! చక్రధారి, దొండపండు వంటి తిరుఅధరములు కల నా స్వామిని చూసి స్వచ్ఛమైన నా ప్రేమను చెప్పి శీఘ్రముగా పరుగెత్తి వచ్చి,.. కాటుకతో అమరి ఉన్న అందమైన విశాల నేత్రములు కల స్త్రీల ముందు నా చేతిమీద ఉండి, నేతితో కూడిన భోగ్యమైన ప్రసాదమును పాలతో కూడా ప్రతిరోజు ఆరగించండి" అంటూ చిలుకలను ప్రార్థిస్తున్నారు నాయిక.








దాసోహం

తి.మొ.(6-8-3)పాశురంలో "ఓ తుమ్మెద గుంపులారా! కురువంశపు రాజులైన పాండవుల కొరకు అందమైన గుర్రాలతో ఉన్న గొప్ప రథముతో సేనలను భస్మమయ్యేలా సంహరించిన ఉపకారకుడైన కృష్ణయ్య అలంకరించుకున్న చల్లని తులసిమాలలోని మకరందాన్ని గ్రోలి, దానితోనే పరుగున వచ్చి నా కేశములలోని కాంతివంతమైన గొప్ప పుష్పములలోని మకరందమును పానము చేయండి" అంటూ తుమ్మెదలతో దూతప్రేషణ చేస్తున్నారు నాయిక.



చక్రధారి



ప్రసాదము



6-8-2







19-11-2022






తుమ్మెద గుంపులు




పాండవులు



తాత్పర్యం అందించిన శ్రీమతి పద్మజగారికి దాసోహమ్

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR








6-8-3

# THIRUVAIMOZHI.
# 6-8 PONNULAGU
## PASURAM 4,5,6




పరమాత్మ తనకున్నదంతా ఆశ్రితులతో కలసి పంచుకుంటాడు!

తి.మొ.(6-8-4)పాశురంలో "నా మొల్లపుష్పముపై ఉన్న తేనెను త్రాగే తుమ్మెదలారా! పరిశుద్ధమైన మధురవాక్కులను చెప్తూ వెళ్తూ, పూల మకరందాన్ని గ్రోలుటకు వెళ్ళినపుడు... పాపాత్మురాలనైన నన్ను క్షణకాలం కలసి దూరమైనవాడు, గొప్పదైనది తేనెలూరే చల్లని తులసిని కిరీటమందు కలవాడు, నిత్యసూరి నిర్వాహకుడు అయిన పరాత్పరుడిని చూసి,.. 'మేము నీ దయకు పాత్రులైన విధమిదేనా?' అని విన్నవించాలి సుమండీ" అని పరమపదానికి వెళ్ళి తన తరఫున న్యాయమడగమని తుమ్మెదలతో చెప్తున్నారు పరాఙ్కుశ నాయిక.

20-11-2022

తి.మొ.(6-8-5)పాశురంలో "నేను పెంచిన చిలుకలారా! మీకు నేనొక మాట చెప్తాను రండి!క్రూరమైన కళ్ళు కల గరుడాళ్వార్లని అధిరోహించి వచ్చి పాపాత్మురాలనైన నా మనసు అపహరించినవాడు, పుణ్డరీకాక్షుడు, నీలమేఘశ్యాముడు, ఎర్రని తిరుఅధరములు కలవాడు, అందమైన కల్పవృక్షము వంటి ఆ స్వామిని ఎక్కడికి వెళ్ళి అయినా సరే దర్శించి, 'ఇదేనా నీ దయాగుణము?' అని అడగండి" అంటున్నారు ఆళ్వారు నాయిక.




తి.మొ.(6-8-6)పాశురంలో "క్రూర పాపాలు కల నేను పెంచిన చిన్ని చిలుకలారా (గోరువంకలారా)! మెరుపు వంటి యజ్ఞోపవీతముతో ఉన్న వక్షస్థలము కల నావాడు, నా నల్లని స్వామి, నా కృష్ణయ్య... తన దీర్ఘమైన తిరువడిగళ్ళపై అమరి ఉన్న చల్లని తులసిని మనకి తప్ప మరెవరికీ ఇవ్వనివాడు, (ఆ స్వామి వద్దకు) వెళ్ళి, నేర్చుకొమ్మని నేను మీకు చెప్పిన మాటలను (ఇదేనా నీ దయాగుణము అంటూ) చెప్పండి" అని చిన్నపక్షులతో దూతప్రేషణ చేస్తున్నారు నాయిక.

తాత్పర్యం అందించిన శ్రీమతి పద్మజగారికి దాసోహమ్



ఈ పాశురాలు వింటే మాకేంటి? అంటారా!!

తి.మొ.(6-8-7)పాశురంలో "ఓ బొమ్మలారా! అవిసెపుష్పం వంటి కాంతి కలవాడు, పుణ్డరీకాక్షుడు, సమస్త అచేతనములకు - సకల చేతనులకు అంతర్యామియై ఉన్నవాడు, ఆశ్చర్య చేష్టితములు చేసేవాడు, నా చక్రధారి, బలమైన గుర్రపు నోటిని చీల్చిన కేశిసంహారి, మధుసూదనునికి నా మాట చెప్పి పాపాత్మురాలైన నాయొక్క దుఃఖాన్ని తీరుస్తారా!" అంటూ అచేతనమైన బొమ్మలను అడుగుతున్నారు నాయిక.

తి.మొ.(6-8-8)పాశురంలో "వైవర్ణ్యమును పొంది పాపాత్మురాలనైన నేను ఈ విధంగా ఎంతకాలం బాధపడతాను? దోషము లేని రెక్కలు కల ఓ తెల్లకొంగా! దయచేసి ఒకరోజు... నిర్దోషమైన శ్యామమైన కాంతి కల కేశపాశం కల నిత్యసూరి నిర్వాహకుని చూసి, 'అఖిలహేయ ప్రత్యనీకమైన మిమ్మల్ని తప్ప మరొకరిని తిరిగి చూడదు' అని చెప్పండి" అని తన గురించి స్వామితో చెప్పమని కొంగతో దూతప్రేషణ చేస్తున్నారు పరాఙ్కుశ నాయిక.












అంతర్యామి

KESI VADH

6-8-7














6-8-8



NAYIKA





తి.మొ.(6-8-9)పాశురంలో "నీటి అలల మీద సంచరించి ఆహారం కోసం వెతుకుతున్న పెద్దకొంగలారా! పాపాత్మురాలనైన నేను మీరు తప్ప మరొక రక్షకుడిని కలదానను కాను; గొప్పదైన కారుమబ్బు వంటి ఆశ్రితసులభుడు, నిత్యసూరినాయకుడైన కణ్ణన్ ని చూసి ఆ స్వామి చెప్పిన మాటలను తీసుకొచ్చి నా మీద దయతో ప్రతిరోజూ వచ్చి చెప్పండి" అంటూ స్వామి రాకపోయినా కనీసం ఆయన కబురు చెప్పి తనను ఉజ్జీవింప చేయమని కొంగలను కోరతున్నారు నాయిక.

**THIRUVAIMOZHI 6-8 PONNULAGU**

**PASURAM 9,10,11**

తి.మొ.(6-8-10)పాశురంలో "మీ చక్కని మగపక్షి, మీరూ, మీ వారందరూ వచ్చి ఉండి, ఒక్క బాధ కూడా లేకుండా పూవుల మీద సంచరిస్తున్న హంసలారా! నా శ్రియఃపతికి నా గురించి 'ఈమె ఈవిధంగా ఉంది చూడండి' అని (ఏకాంత) మందిరంలో ఒక మాట చెప్పి బదులు మాటను (నాకు) చెప్పండి" అంటూ జంటహంసలతో చెప్తున్నారు ఆళ్వారునాయిక.





KANNAN






**తాత్పర్యం అందించిన శ్రీమతి పద్మజగారికి దాసోహమ్**

ఆశ్రిత సులభుడు





**6-8-9**

తి.మొ.(6-8-11)పాశురంలో "మంచి శబ్దములను పరిశీలించి తీసుకుని, మధుసూదనుడైన ఉపకారకుని శ్రీపాదముల విషయమై, పరిమళభరిత పూదోటలచే చుట్టబడిన ఆళ్వార్ తిరునగరికి స్వామియైన శ్రీమత్ శఠకోపమునులు అనుగ్రహించిన, అవతారరూపములైన వెయ్యిపాశురాలలో అద్వితీయమైన ఈ పదిపాశురములను అభ్యసించువారు - నీటి మడుగులయందున్న సూక్ష్మమైన ఇసుక వలె (భక్తితో) నీరై కరుగుతారు" అంటూ ఫలశ్రుతిని కృప చేస్తున్నారు స్వామి నమ్మాళ్వారు.






NAYIKA








SRIYAHPATHI

**6-8-10**


**6-8-11**


**PASURALU - AVATARALU**










భక్తితో నీరై కరగటం




22-11-2022


యతిరాజనాథవల్లి గోష్ఠి
6-9
నీరాయ్
6-9
నీరాయ్

# BOMMALA NALAIRAM






ASMAD GURUBHYO NAMAHA

SRIMATHE RAMANUJAYA NAMAHA










6-9 NEERAY

PADMAJA AMMA
GARIKI
DASOHAM





ADIYEN NAMBURU
SIRISHA
RAMANUJA DASI
GUNTUR

*1. నీరాయ్ నిలనాయ్ । తీయాయ్ కాలాయ్ నెడువానాయ్ ।
శీరార్ శుడర్ గళ్ ఇరండాయ్ । శివనాయ్  అయనా నాయ్ ॥
కూరార్ ఆజి* వెణ్ శంగేంది । కొడియేన్ పాల్
వారాయ్ । ఒరునాళ్ । మణ్ణుం విణ్ణుం మగిజ*వే ॥ (2) 3539

2. మణ్ణుం విణ్ణుం మగిజ* । కురళాయ్ వలం కాట్టి ।
మణ్ణుం విణ్ణుం కొండ । మాయవమ్మానే ॥
నణ్ణి ఉనైనాన్ । కండుగందు కూత్తాడ ।
నణ్ణి ఒరునాళ్ । ఞాలత్తూడే నడవాయే ॥
3. ఞాలత్తూడే నడందు నిన్రుం । కిడం దిరుందుం ।
శాల ప్పల నాళ్ । ఉగందోరు యిర్గళ్ కాప్పానే ॥
కోల త్తిరుమామగళోడు । ఉన్నై క్కూడాదే ।
శాల ప్పలనాళ్ అడియేన్ । ఇన్నుం తళర్వేనో ॥
4. తళరందు మ్మురిందుం । శకడ వశురర్ ఉడల్ వేరా ।
పిళందు వీయ । తిరుక్కాల్ ఆండ పెరుమానే ॥
కిళరందు పిరమన్ శివన్ । ఇందిరన్ విణ్ణవర్ శూజ* ।
విళంగ ఒరునాళ్ । కాణ వారాయ్ విణ్ మీదే ॥
5. విణ్ మీదు ఇరుప్పాయ్ మలైమేల్ నిర్పాయ్ । కడల్ శేర్ పాయ్ ।
మణ్ మీదు ఉజల్* వాయ్ ।  ఇవర్ట్రుళ్ ఎంగుం మరైందు ఉరైవాయ్ ॥
ఎణ్ మీదియన్ర పుర అండ త్తాయ్ । ఎనదావి
ఉణ్మీదాడి । ఉరుక్కాట్టాదే । ఒళిప్పాయో ॥
6. పాయ్ ఓరడివైత్తు అదన్ కీజ్* । పరవై నిలమెల్లాం
తాయ్ । ఓర్ అడియాల్ । ఎల్లా ఉలగుం తడవంద -
మాయోన్ ॥ ఉన్నై కాణ్బాన్ । వరుంది ఎనైనాళుం ।
తీయోడు ఉడన్ శేర్ మెజు*కాయ్ । ఉలగిల్ తిరివేనో ॥
7. ఉలగిల్ తిరియుం కరుమ గదియాయ్ । ఉలగమాయ్।
ఉలగుక్కే ఓరు ఇరుం ఆనాయ్ । పురందత్తు ॥
అలగిల్ పొలింద । తిశై పత్తాయ వరువేయో ।
అలగిల్ పొలింద । అరివిలే నుక్కు అరుళాయే ॥
8. అరివిలేనుక్కు అరుళాయ్ । అరివార్ ఉయరా నాయ్ ।
వెరికొళ్ శోది మూర్తి । అడియేన్ నెడుమాలే ॥
కిరిశెయిదు ఎన్నై పురత్తిట్టు । ఇన్నం కెడుప్పాయో ।
పిరిదు ఒన్రి అరియా అడియేన్ । ఆవి తిగైక్కవే ॥
9. ఆవితిగైక్క । ఐవర్కు మైక్కుం శిర్రింబం।
పావి ఏనై । పలనీ కాట్టి ప్పడుప్పాయో ॥
తావి వైయుం కొండ । తడం తామరై గట్కే ।
కూవిక్కొళ్ళుం కాలం । ఇన్నం కురుగాదో ॥

10. కురుగా నీళా । ఇరుది కూడా ఎనై యూజి*।
చిరుగా పెరుగా । అళవిల్ ఇన్బం శేర్ ందాలుం ॥
మరుకాల్నిని మాయోన్ । ఉనక్కే ఆళాగుం ।
శిరుకాలత్తై ఉరుమో । అందో తెరి ఇలే ॥
*11. తెరిదల్ నినైదల్ । ఎణ్ణల్ ఆగా తిరుమాలుక్కు ।
ఉరియ తొండర్ తొండర్ । తొండన్ శడగోపన్ ॥
తెరియ చ్చొన్న । ఓరాయిరత్తుళ్ ఇప్పత్తుం ।
ఉరియ తొండరాక్కుం । ఉలగ ముండార్కే ॥ (2) 3549


తి.మొ.(6-9) నీరాయ్ అవతారిక: "గత తి.మొ.లో దూతప్రేషణ చేసినా పరమాత్మ రాకపోవడం చేత, తన దుఃఖాన్ని చూసి చేతనాలు(పక్షులు), అచేతనాలు(వృక్షాలు, బొమ్మలు) కరిగి నీరౌతున్నాయి కాబట్టి ఈ తి.మొ.లో తానే గొంతెత్తి పిలిస్తే పరమపదనాథుడు కూడా తప్పక మనసు కరిగి వస్తాడని ఆశతో పరమపదానికి వినపడేలా పెద్దధ్వనితో స్వామిని పిలుస్తున్నారు."

THIRUVAIMOZHI
6-9 NEERAY

తి.మొ.(6-9-1)పాశురంలో "నీరుగా, భూమిగా, అగ్నిగా, వాయువుగా, వినీలాకాశంగా అయినవాడు, పరిపూర్ణ ప్రకాశంతో తేజోరూపులైన సూర్యచంద్రులుగా, శివుడుగా, బ్రహ్మగా అయిన ఓ సర్వాంతర్యామీ! వాడియైన చక్రము, తెల్లని శంఖము ధరించి భూమ్యాకాశాలు (ఉభయవిభూతులు) సంతోషించే విధంగా పాపియైన నా వద్దకు ఒకరోజు వేంచేయుమా!" అంటూ పరమాత్మ అప్రాకృత దివ్యమఙ్గళతిరుమేనిని దర్శించాలన్న తమ కోరికను తెలుపుతున్నారు స్వామి నమ్మాళ్వార్లు.

AVATHARIKA,
PASURAM 1.2.3






THIRUVAIMOZHI
6-9 NEERAY

AVATHARIKA





6-9-1

PANCHABHUTHALU,
SUN, MOON

సర్వాంతర్యామి




22-11-2022

స్వామి నమ్మాళ్వార్








తాత్పర్యం అందించిన శ్రీమతి పద్మజగారికి దాసోహమ్




తి.మొ.(6-9-2)పాశురంలో "ఉభయ విభూతులు ఆనందించే విధంగా పొట్టి బ్రహ్మచారివై (వామనుడవై), (సౌందర్యమనే) బలము చూపించి, భూమ్యాకాశాలను స్వీకరించిన ఆశ్చర్యకర చేష్టితములు చేసే స్వామీ! నిన్ను నేను సమీపించి దర్శించి సంతోషంతో నృత్యము చేయునట్లు ఒకరోజు నా వద్దకు వచ్చి భూమిపై సంచరించుమా!" అంటూ ప్రార్థిస్తున్నారు ఆళ్వార్లు.


తి.మొ.(6-9-3)పాశురంలో "భూమిమీద నడచి, నిలచి, శయనించి, కూర్చుని ఉండి చాలాకాలం ప్రతియుగమునందు ప్రాణులను రక్షించేవాడా! అందమైన లక్ష్మీదేవితో కూడిన నిన్ను పొందక దాసుడనైన నేను ఇంకెంతకాలం తల్లడిల్లాలో!" అంటూ బాధపడుతున్నారు ఆళ్వార్లు.


# THIRUVAIMOZHI 6-9 NEERAY

## PASURAM 2,3

తి.మొ.(6-9-3)పాశురంలో "భూమిమీద నడచి, నిలచి, శయనించి, కూర్చుని ఉండి చాలాకాలం ప్రతియుగమునందు ప్రాణులను రక్షించేవాడా! అందమైన లక్ష్మీదేవితో కూడిన నిన్ను పొందక దాసుడనైన నేను ఇంకెంతకాలం తల్లడిల్లాలో!" అంటూ బాధపడుతున్నారు ఆళ్వార్లు.







6-9-2




22-11-2022

1) 108దివ్యదేశాలలో పరమాత్మ నిల్చున్న, కూర్చున్న, శయనించిన స్థితులలో వేంచేసినవి ఎన్నెన్ని?

1.కూర్చున్న స్థితి...21
2. నిలుచున్న స్థితి...60
3. శయన స్థితి....27










6-9-3








చేసేది ఎవరు? చేయించేది ఎవరు? ఫలమిచ్చేది ఎవరు?

తి.మొ.(6-9-4)పాశురంలో "శిథిలమై, విరిగి శకటాసురుని శరీరావయవాలు వేరువేరుగా బద్దలై నశించునట్లు శ్రీపాదమును చాచిన ఓ స్వామీ! (నిన్ను సేవించాలని) యత్నించి బ్రహ్మ, రుద్రుడు, ఇంద్రుడు, దేవతలు చుట్టూ చేరి స్తుతించగా ప్రకాశించేలా ఒకరోజు ఈ భూలోకమందు కనపడేలా రావయ్యా!" అంటూ ప్రార్థిస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.

THIRUVAIMOZHI
6-9 NEERAY


PASURAM
4,5

తి.మొ.(6-9-5)పాశురంలో "పరమపదమునందు కూర్చున్నవాడవై, తిరుమలయందు నిల్చున్నవాడవై, క్షీరాబ్ధిలో పవళించినవాడవై, భూమియందు సంచరించువాడవై, ఈ పదార్థములందు అంతటా దాగి ఉండేవాడవై, అసంఖ్యాకములైన అండములలో ఉన్నవాడవై, నా ఆత్మకు బయట లోపల సంచరించే నీవు.. నీ దివ్యమఙ్గళ తిరుమేనిని కనిపించకుండా దాచుకుంటావా!?" అంటూ పరమాత్మ వేంచేసిన 5స్థానాలను వివరిస్తూ స్వామి దర్శనార్థమై తపిస్తున్నారు ఆళ్వార్లు.



## శకటాసుర వధ









6-9-4













23-11-2022

పరమాత్మ వేంచేసిన ఐదు స్థానాలు

అంతర్యామి







6-9-5





తాత్పర్యం అందించిన శ్రీమతి పద్మజగారికి దాసోహమ్

ADIYEN NAMBURU
SIRISHA RAMANUJA
DASI GUNTUR

తి.మొ.(6-9-6)పాశురంలో "అంతటా వ్యాపించు విధంగా ఒక శ్రీపాదముంచి, ఆ తిరువడి క్రింద విశాలమైన భూమినంతటినీ కొలిచి, మరొక శ్రీపాదము చేత అన్ని(ఊర్ధ్వ) లోకాలను కొలిచిన ఆశ్చర్యభూతుడా! నిన్ను దర్శించుటకై అన్ని రోజులు అగ్నికి చేరువుగా మైనం వలె బాధపడుతూ లోకంలో తిరిగేదా?!" అంటూ పరమాత్మను సేవించాలని పరితపిస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.

**PASURAM 6,7**

తి.మొ.(6-9-7)పాశురంలో "లోకంలో జరుగుతున్న కర్మలకు ఫలప్రదుడవై, (ఆ కర్మలు చేసే) లోకులై, లోకాలకు ఆత్మవై ఉన్నవాడవు, అణ్డములకు ఆవల అసంఖ్యాకమై పదిదిక్కుల వ్యాపించిన ఆత్మలకు నిర్వాహకుడా! అసంఖ్యేయ అజ్ఞాన నిధియైన నన్ను అనుగ్రహించు" అంటూ కర్త-కర్మ-క్రియ అన్నీ అయిన పరమాత్మకు తమ ఆకిఞ్చన్యాన్ని తెలుపుతున్నారు స్వామి నమ్మాళ్వార్లు.

# THIRUVAIMOZHI 6-9 NEERAY













6-9-6





23-11-2022







6-9-7




తాత్పర్యం అందించిన శ్రీమతి పద్మజగారికి దాసోహమ్

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR

**SRI VAGUKTHIPRASASTHI**

# 80- SLOKAM

## THIRUVAIMOZHI DIVYA PRABANDHAM - THIRUMALA




1




2







వెంకటాచలం గొప్ప ఆకారం కలిగి ఉన్నది



తిరుమలలో శ్రీనివాసుడు నిత్య వాసం చేస్తారు




3

**24-11-2022**

**PADMAJA GARIKI DASOHAM**




తిరుమలలో ఉద్యానవనాలు ఉన్నాయి






4







తిరుమలలో జలపాతాలు ఉన్నాయి

5




ప్రబంధం అనేక పరమాత్మ గుణాలు రస ప్రవాహాలు ఉన్నాయి



విషయాలు చెడ్డవనీ, పరమాత్మ మంచివాడు అనీ ఆళ్వార్లు ఆశ్రయించారా!!!
ఆళ్వార్లెందుకు పరమాత్మను కోరుకుంటున్నారు??!!!

తి.మొ.(6-9-8)పాశురంలో "జ్ఞానవంతులను ఆత్మగా కలిగి, పరిమళించే తేజోమయమైన దివ్యతిరుమేని కల స్వామీ, దాసునిపై మిక్కిలి వ్యామోహం కలవాడా! జ్ఞానహీనుడనైన నన్ను అనుగ్రహించవయ్యా! ఏదో ఒక ఉపాయముతో నన్ను బాహ్యవిషయాలలో పడద్రోసి ఇంకనూ చెడగొట్టెదవా!! నిన్ను తప్ప వేరైన ఉపాయమెరుగని ఈ దాసుని మనసు భ్రమింప చేస్తావా!?" అంటున్నారు ఆళ్వార్లు.

# THIRUVAIMOZHI 6-9 NEERAY

తి.మొ.(6-9-9)పాశురంలో "మనసు అల్లాడేలా, ఐదుగురు(పంచేంద్రియాలు) బాధించేలా అల్పసుఖములను ఈ పాపాత్మునికి పలువిధాలుగా నీవు చూపించి బాధిస్తావా? కొలిచి భూమిని స్వీకరించిన విశాలమైన తామరల (వంటి నీ శ్రీపాదముల) వద్దకే పిలుచుకుని (నన్ను) స్వీకరించే కాలము ఇంకా దగ్గరవలేదా!?" అంటూ ప్రశ్నిస్తున్నారు ఆళ్వార్లు.

## PASURAM 8,9










6 - 9 - 8








పంచేంద్రియాలు





6 - 9 - 9


24-11-2022


## THIRUVAIMOZHI 6-9 NEERAY

తి.మొ.(6-9-10)పాశురంలో "ఓ ఆశ్చర్యభూతుడా! పొట్టి-పొడుగు కానిది, నశించనిది, ఎన్నడూ కృశించనిది-స్థూలము (సన్నం-లావు) కానిది, అవధి లేని (ఆత్మానుభవ) సుఖమును పొందినప్పటికీ, పరిశీలించి చూస్తే... తదేకంగా (మళ్ళని విధంగా) నీకే దాసుడనై చేసే కైంకర్యానందం స్వల్పకాలమే అయినా దీనికి ఆ ఆత్మానుభవం సాటి కాదు" అంటూ ప్రాప్తమైన పరమాత్మయే పొందదగినవాడు అని నిష్కర్షిస్తున్నారు ఆళ్వార్లు.

తి.మొ.(6-9-11)పాశురంలో "(కేవల) శ్రవణ మనన నిధిధ్యాసముల చేత పరిచ్ఛేదింపబడని శ్రియఃపతికి అనన్యంగా(ప్రీతితో) దాసులైనవారి దాసులకు దాసులైన శ్రీమత్ శఠకోపమునులు విశదపరచి అనుగ్రహించిన అద్వితీయములైన వెయ్యి పాశురాలలో ఈ పది పాశురాలు (అనుసంధించువారు)... లోకాలను (ప్రళయసమయంలో) ఆరగించిన జగద్రక్షకునికి అనన్యార్హ దాసులు (శేషభూతులు) అవుతారు" అంటూ ఫలశృతిని కృప చేస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.

**తాత్పర్యం అందించిన శ్రీమతి పద్మజగారికి దాసోహమ్**







6-9-10






6-9-11

24-11-2022




# 6-10 ఉలగమ్ ఉణ్డ

6-10 ఉలగమ్ ఉణ్డ

అస్మత్ గురుభ్యోనమః

శ్రీమతే రామానుజాయ నమః


















పసుమర్తి.
నందకిషోర్ గారు,
పద్మజా గారికి
దాసోహం




చిత్రాలను
అందించిన వారు:
అడియేన్ నంబూరు
శిరీష రామానుజ
దాసి గుంటూరు



దాసోహం

తాత్పర్యం అందించిన
శ్రీమతి పద్మజగారికి
దాసోహమ్



## తిరువాయి మొజి*

### 6 వ పత్తు - 10. ఉలగం ఉండ (కోయిల్ తిరువాయ్ మొజి*) (3550- 3560)

*1. ఉలగం ఉండ పెరువాయా । ఉలప్పిల్ కీర్తి అమ్మానే ।
నిలవుం శుడర్ శూజ్*ఒళి మూర్తి । నెడియాయ్ అడియేన్ ఆరు ఇరే ॥
తిలదం ఉలగు క్కాయ్ నిన్ర । తిరువేంగడత్తు ఎంబెరుమానే ।
కులతొల్ అడియేన్ ఉనపాదం । కూడు మారు కూరాయే ॥ (2) 3550
2. కూరాయ్ నీరాయ్ నిలనాగి । కొడువల్ అశురర్ కులమెల్లాం ।
శీరా ఎరియుం తిరునేమి వలవా । దైవ క్కోమానే ॥
శేరార్ శునై తామరై శెం తీ మలరుం । తిరువేంగడత్తానే ।
ఆరా అన్బిల్ అడియేన్ । ఉన్నడిశేర్ వణ్ణ మరుళాయే ॥
3. వణ్ణ మరుళ్ కొళ్ అణిమేగ వణ్ణా । మాయ అమ్మానే ।
ఎణ్ణం పుగుందు తిత్తిక్కుం అముదే । ఇమైయోర్ అదిపతియే ॥
తెణ్ణల్ అరువి మణి పొన్ ముత్తలైక్కుం । తిరువేంగడత్తానే ।
అణ్ణలే ఉన్నడి శేర । అడియేఱ్కు ఆవా వెన్నాయే ॥
4. ఆవా వెన్నాదు ఉలగత్తై అలైక్కుం । అశురర్ వాణాల్ మేల్ ।
తీవాయ్ వాళి మజై* పొజిం*ద శిలైయా । తిరుమామగళ్ కేళ్వా -
దేవా ॥ శురర్ గళ్ ముని క్కణంగళ్ విరుంబుం । తిరువేంగడ త్తానే ।
పూవార్ కజ*ల్ గళ్ అరువినైయేన్ । పొరుందు మారు పుణరాయే ॥
5. పుణరా నిన్ర మరం ఏజుం* । అన్రు ఎయిద ఒరువిల్ వలవా వో ।
పుణర్ ఏయ్ నిన్ర మరం ఇరండిన్ । నడువే పోన ముదల్వా వో ॥

తిణరార్ మేగ మెన క్కరిళు శేరుం । తిరువేంగడ త్తానే ।
తిణరార్ శార్ ం గత్తు ఉనపాదం । శేర్వదు అడియేన్ ఎన్నాళే ॥
6. ఎన్నాళే నాం మణ్ణలంద । ఇణై తామరై గళ్ కాణ్బ దర్కెన్రు ।
ఎన్నాళుం నిన్రు ఇమైయోర్ గళ్ ఏత్తి । ఇరైంజి ఇన మిన మాయ్ ॥
మెయినాళ్ మనత్తాల్ వజి*పాడు శెయ్యుం । తిరువేంగడ త్తానే ।
మెయినాన్ ఎయిది ఎన్నాళ్ । ఉన్ అడిక్కళ్ అడియేన్ మేవు వదే ॥
7. అడియేన్ మేవి అమర్ గిన్ర అముదే । ఇమైయోర్ అదిపతియే ।
కొడియా అడు పుళ్ ఉడైయానే । కోల క్కనివాయ్ పెరుమానే ॥
శెడియార్ వినైగళ్ తీర్ మరుందే । తిరువేంగడత్తు ఎంబెరుమానే ।
నొడియార్ పొజు*దుం ఉనపాదం । కాణ నోలాదు ఆర్తేనే ॥
8. నోలాదు ఆర్తేన్ ఉనపాదం । కాణ ఎన్రు నుణ్ ఉణర్విల్ ।
నీలార్ కండత్తు అమ్మానుం । నిరై నాన్ముగనుం ఇందిరనుం ॥
శేలేయ్ కణ్ణార్ పలర్ శూజ* విరుంబుం । తిరువేంగడ త్తానే ।
మాలాయ్ మయక్కి అడియేన్ పాల్ । వందాయ్ పోలే వారాయే ॥
9. వందాయ్ పోలే వారాదాయ్ । వారాదాయ్ పోల్ వరువానే ।
శెం తామరై క్కణ్ శెంగనివాయ్ । నాల్ తోళ్ అముదే ఎనదుయిరే ॥
శిందామణి గళ్ పగరల్లై పగల్ శెయ్ । తిరువేంగడ త్తానే ।
అందో అడియేన్ ఉనపాదం । అగల కిల్లేన్ ఇరైయుమే ॥
*10. అగల గిల్లేన్ ఇరైయు మెన్రు । అలర్ మేల్ మంగై ఉరైమార్బా ।
నిగరిల్ పుగజా*య్ ఉలగం మూన్రుడైయాయ్ । ఎన్నై ఆళ్వానే ॥
నిగరిల్ అమరర్ ముని క్కణంగళ్ విరుంబుం । తిరువేంగడ త్తానే ।
పుగల్ ఒన్రిల్లా అడియేన్ । ఉన్ అడిక్కీజ్* అమరందు పుగుందేనే ॥ (2)
*11. అడిక్కీజ్*అమరుందు పుగుందు। అడియీర్ వాజ్* మిన్ ఎన్రెన్రు అరుళ్ కొడుక్కుం ।
పడి క్కేజి*ల్లా పెరుమానై । పజ*న కురుగూర్ చడగోపన్ ॥
ముడిప్పాన్ శొన్న ఆయిరత్తు । తిరు వేంగడత్తుక్కు ఇవై పత్తుం ।
పిడిత్తార్ పిడిత్తార్ వీర్టి రుందు । పెరియ వానుళ్ నిలావు వరే ॥ (2) 3560



ఎందుకు అర్చామూర్తిగా ఉన్న తిరుమల శ్రీనివాసునికి శరణాగతి చేస్తున్నారు ఆళ్వార్లు?!!

తి.మొ.(6-10) ఉలగమ్ ఉణ్ణ అవతారిక: "గత తి.మొ.లో పరమపదమునకు వినబడేవిధంగా తమ బాధను మొరపెట్టుకున్నా శ్రియఃపతి రానందున ఇక ప్రపత్తి తప్ప మరియొక ఉపాయము లేదని నిశ్చయించి తమ అనన్యగతిత్వాన్ని తెలుపుతూ పిరాట్టి పురుషకారంతో తిరుమల శ్రీనివాసుని శ్రీచరణముల వద్ద శరణాగతి చేస్తున్నారు.


తి.మొ.(6-10-1)పాశురంలో "లోకములను ఆరగించిన పెద్దనోరుగలవాడా (జగద్రక్షకా)! అవధి లేని కీర్తికల ఓ స్వామీ! నిరతిశయ తేజస్సు చేత వ్యాప్తమైన దివ్యతిరుమేని కలవాడా! గొప్ప మహిమ కలవాడా! దాసుడనైన నాకు పూర్ణమైన ప్రాణభూతుడా! లోకములకు తిలకము వంటివాడవై ఉన్న శ్రీ వేంకటాచలపతీ! వంశపారంపర్యంగా అనాదిగా దాసుడనైన నేను నీ శ్రీపాదపద్మములు చేరువిధమును అనుగ్రహించు" అంటూ ప్రార్థిస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.

AVATHARIKA, PASURAM 1

THIRUVAIMOZHI 6-10 ULAGAM UNDA



thiruvAimozhi – 6.10 – ulagamuNda – dhivya... Visi



Saranaagathi |




Sri Alarmelmangai Thaayar, Tirupathi - Sri... Visit


ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR

6-10 AVATHARIKA

25-11-2022

GOVINDA, GOVINDA





6-10-1

శ్రీ పాదాలు







ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR

తాత్పర్యం అందించిన శ్రీమతి పద్మజగారికి దాసోహమ్

పాపాలు ఎలా వస్తాయి?
పరమాత్మకు ఇష్టమైన పని ఏమిటి??
చరమోపాయము/పంచమోపాయము/
అంతిమోపాయము ఉందా? లేదా?!!

తి.మొ.(6-10-2)పాశురంలో "క్రూరమైన బలిష్ఠులైన అసురల వంశమంతా ముక్కలై, భస్మమై, మట్టిలో కలిసేలా ఉగ్రజ్వాలల సుదర్శన చక్రాన్ని కుడి శ్రీహస్తమునందున్న నిత్యసూరి నిర్వాహకా! బురదతో నిండిన కొలనులలోని నీటిలో ఎర్రని నిప్పు వలె వికసించే తామరలు కల వేంకటాచలమందున్న శ్రీనివాసా! అపరిచ్ఛిన్న ప్రేమకల దాసుడనైన నేను నీ శ్రీపాదములను చేరు విధమును అనుగ్రహించు" అంటూ తమ విరోధాలను రూపుమాపే చక్రధారిని ప్రార్థిస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.

తి.మొ.(6-10-3)పాశురంలో "ప్రకాశంతో మోహింపచేసే అందమైన మేఘవర్ణుడా! ఆశ్చర్యచేష్టితుడా! నా మనసులో ప్రవేశించి తీయగా ఉండే అమృతమా! దేవాదిదేవా! రత్నాలను, బంగారాన్ని, ముత్యాలను ప్రోగేసే నిర్మలమైన అందమైన జలపాతములు కల ఓ వేంకటాచలపతీ! స్వామీ! నీ తిరువడిగళ్ళను ఆశ్రయించిన దాసునిపై కృప చూపించు" అంటున్నారు ఆళ్వార్లు.

తి.మొ.(6-10-4)పాశురంలో "అయ్యో! అని జాలి చూపక లోకాన్ని బాధించే రాక్షసుల జీవితకాలంపై అగ్నిముఖాల బాణాలను వర్షంగా కురిపించే ధనస్సు కలవాడా! లక్ష్మీవల్లభా! స్వామీ! దేవతలు, మునులు ఆదరించే శ్రీవేంకటాచలపతీ! పుష్పసదృశమైన నీ శ్రీపాదపద్మములను క్రూరపాపియైన నేను చేరు విధమును అనుగ్రహించు" అని ప్రార్థిస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.

## THIRUVAIMOZHI 6-10 ULAGAM UNDA


## PASURAM 2,3,4







6-10-2









6-10-3









6-10-4

తాత్పర్యం అందించిన శ్రీమతి పద్మజగారికి దాసోహమ్

చిత్రాలను అందించిన వారు: అడియేన్ నంబూరు శిరీష రామానుజ దాసి గుంటూరు

# THIRUVAIMOZHI 6-10
# ULAGAM UNDA


స్వామికి ఆరగింపు చేసే ముందు ఏ పాశురం సేవించాలి?
స్వామి పరాశర భట్టరువారు ఏం సేవించమన్నారు??

తి.మొ.(6-10-5)పాశురంలో "ఆనాడు (శ్రీరామావతారంలో) దట్టంగా పెరిగిన సప్తసాలవృక్షాలను కొట్టిన అద్వితీయ ధనుర్ధారీ! దగ్గరగా చేరి ఉన్న రెండు మద్ది చెట్ల నడుమ వెళ్ళిన జగత్కారణుడా! దట్టమైన మేఘము వలె ఉన్న ఏనుగులు చేరి ఉన్న వేంకటాచలమున వేంచేసి ఉన్నవాడా! బలమైన శార్ఙ్గమనే ధనస్సు కల నీ శ్రీపాదములను దాసుడనైన నేను పొందుట ఎన్నడో కదా!" అంటూ పరితపిస్తున్నారు ఆళ్వార్లు.




## 28-11-2022

తి.మొ.(6-10-6)పాశురంలో "భూమిని కొలిచిన శ్రీపాదద్వంద్వములను సేవించుట ఎన్నటికో... అని నిత్యసూరులు సదా స్తుతించే, గుంపులు-గుంపులుగా ఆశ్రయించే, మనోవాక్కాయములతో కైంకర్యం చేసే శ్రీవేంకటాచలపతీ! దాసుడనైన నేను నీ తిరువడిగళ్ళను యథార్థంగా (ప్రత్యక్షముగా) పొంది, అమరికతో ఉండుట ఎన్నడో కదా!" అంటూ చింతిస్తున్నారు ఆళ్వార్లు.







PASURAM 5,6,7

తి.మొ.(6-10-7)పాశురంలో "దాసుడనైన నేను సమీపించి నిరంతరం అనుభవించదగిన భోగ్యమైన అమృతమా! దేవాదిదేవా! శత్రునాశకుడైన గరుడుని ధ్వజముగా కలవాడా! అందమైన, పండు వలె ఉన్న తిరుఅధరములు కల ఓ స్వామీ! పాపముల వలన కలిగే దుఃఖములను తీర్చే ఔషధం వంటివాడా! తిరుమలపై వెలసిన నా స్వామీ! నీ శ్రీపాదములను సేవించే పుణ్యము చేయకపోయినా, నేను ఒక్క క్షణం కూడా ఎడబాసి ఉండలేను" అంటూ ఆవేదన చెందుతున్నారు స్వామి నమ్మాళ్వార్లు.

**తాత్పర్యం అందించిన శ్రీమతి పద్మజగారికి దాసోహమ్**

**చిత్రాలను అందించిన వారు: అడియేన్ నంబూరు శిరీష రామానుజ దాసి గుంటూరు**

తి.మొ.(6-10-9)పాశురంలో "(అభక్తులకు) వచ్చినట్లు ఉండి రానివాడవు (దుర్లభుడు); (భక్తులకు) రానట్లు ఉండి వచ్చువాడవు (సులభుడు); ఎఱ్ఱని తామరల వంటి తిరునేత్రములు, ఎఱ్ఱని దొండపండు వంటి తిరుఅధరములు, నాలుగు భుజములు కల అమృతమా! నా ప్రాణభూతుడా! చింతామణుల వంటి కాంతులతో పగలు కాకపోయినా (రాత్రిని) పగలుగా (కాంతివంతంగా) చేసే శ్రీవేంకటాచలపతీ! అయ్యో! దాసుడనైన నేను నీ శ్రీపాదపద్మములను క్షణకాలమైనా ఎడబాసి ఉండలేను" అంటూ విన్నవిస్తున్నారు ఆళ్వార్లు.

# PASURAM 8,9

బ్రహ్మరుద్రేంద్రాదులు ఆశ్రయించేది ఎవరిని?
వస్తాడనుకున్నప్పుడు రాడు!
రాడనుకున్నప్పుడు వస్తాడు!!

తి.మొ.(6-10-8)పాశురంలో "నీ తిరువడిగళ్ళు సేవించే భాగ్యము పొందకుండా ఉండలేను అంటూ సూక్ష్మబుద్ధి కల నీలకంఠుడు, జ్ఞానమూర్తి కల చతుర్ముఖుడు, ఇంద్రుడు... మీనము వంటి నేత్రములు కల పలు స్త్రీలతో (తమ భార్యలతో) కూడి ఆదరించే విధంగా తిరుమలపై వేంచేసిన ఓ స్వామీ! వ్యామోహశీలివై మోహపరిచి, దాసుని ముందుకు (వసుదేవాదుల ముందుకు) వేంచేసిన విధంగా రావయ్యా!" అంటూ ప్రార్థిస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.










ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR

## 6-10-8


## 6-10-9

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR




తాత్పర్యం అందించిన శ్రీమతి పద్మజగారికి దాసోహమ్

THIRUVAIMOZHI 6-10
ULAGAM UNDA

29-11-2022

చిత్రాలను అందించిన వారు: అడియేన్ నంబూరు శిరీష రామానుజ దాసి గుంటూరు



మోక్షమిచ్చే స్వామి ఉన్నాడు, మోక్షాన్ని కోరుకునే జీవుడున్నాడు,...
మరి ఇక మధ్యన అమ్మ ఎందుకు?
మనం ఎందుకు పిరాట్టి పురుషకారం (సిఫారసు)తో స్వామిని ఆశ్రయించాలి??



తి.మొ.(6-10-11)పాశురంలో "ఓ భక్తులారా! (నా) శ్రీపాదముల క్రింద (అనన్యప్రయోజనులై) అమరి ఉండి ప్రవేశించి ఉజ్జీవించండి, అని ఉపదేశించి అనుగ్రహించే విధముగా ఉన్న సాటిలేని సర్వేశ్వరుని (తిరుమల శ్రీనివాసుడు) గురించి పొలములతో నిండిన ఆళ్వార్ తిరునగరికి నిర్వాహకులైన శ్రీమత్ శఠకోపమునులు... దుఃఖనివృత్తికై అనుగ్రహించిన వెయ్యి పాశురాలలో తిరువేఙ్గడముడైయాన్ (శ్రీ వేంకటాచలపతి) కి అర్పించిన ఈ పది పాశురములు ఆశ్రయించినవారిని (అభ్యసించినవారిని) - ఆశ్రయించినవారు గొప్పదైన పరమపదమునందు వేంచేసి నిత్యానుభవం పొందుదురు" అంటూ ఫలశృతిని అనుగ్రహిస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.

**THIRUVAIMOZHI 6-10**
**ULAGAM UNDA**


**PASURAM 10,11**


తి.మొ.(6-10-10)పాశురంలో "క్షణకాలం ఎడబాసి ఉండలేను అంటూ పుష్పవాసిని అయిన తాయార్లు (అలర్మేల్ మఙ్గై) నిత్యవాసము చేసే వక్షస్థలము కల మాధవుడు, అద్వితీయమైన కీర్తిమంతుడు, ముల్లోకాలను కలిగినవాడు, నన్ను ఏలువాడు, సాటిలేని నిత్యసూరులు - మునుల సమూహాలు ఆదరంతో ఆశ్రయించే శ్రీ వేంకటాచలపతీ! (వేరు) ఉపాయము ఒక్కటీ లేని దాసుడను.. నీ శ్రీపాదపద్మముల క్రింద అమరి ఉండిపోయాను" అంటూ పిరాట్టి పురుషకారంతో శ్రీశ్రియఃపతుల శేర్తి తిరువడిగళ్ళకు అనన్యగతికులై ఆకిఞ్చన్యంతో శరణాగతి చేస్తున్నారు ద్వయమంత్రార్ధ ప్రతిపాదితమైన ఈ విలక్షణమైన పాశురంలో ప్రపన్నజనకూటస్థులైన స్వామి నమ్మాళ్వార్లు.




## ద్వయమంత్రం


**6-10-10**







స్వామి వారికి దాసోహం







తాత్పర్యం అందించిన శ్రీమతి పద్మజగారికి దాసోహమ్

చిత్రాలను అందించిన వారు: అడియేన్ నంబూరు శిరీష రామానుజ దాసి గుంటూరు

**6-10-11**

